www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
ఆదివారం 16, మార్చి 2025
సంపుటి : 15
సంచిక : 147
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily






## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

●జాకీ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదు

●కేంద్ర మంత్రి బండి సంజయ్

వివరాలు 2లో..



## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

●మాజీ మంత్రి హరీశ్‌రావు

కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..



## బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ దేశం వదిలి పోయేలా చేస్తాం

●రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2లో..

# కేసీఆర్ అసెంబ్లీకి రా...

●కృష్ణా జలాలపై చర్చ పెడదాం

●కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

2లో



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం

**రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే వేలంలో ఎవరూ పాల్గొనవద్దని, ఆ భూములను కొనుగోలు చేస్తే అందులో అడుగుపెట్టనీయబోమన్నారు. భూముల విక్రయంపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామన్నారు. భూముల విక్రయాలను ఆపకపోతే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాచిగూడలోని ఓ హెూటల్‌లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గచ్చిబౌలిలో సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఓయూ జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంఘాల నేతలు కోల జనార్దన్, నందగోపాల్, ఉదయ్, చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

●చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

●మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

8లో



## ప్రధాని ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారు

●ప్రధానిని కలవడంలో రాజకీయం ఏముంటుందన్న రేవంత్ రెడ్డి

●ఢిల్లీ పర్యటన పేరుతో దుబారా చేయడం లేదని వివర్శ

●కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని వ్యాఖ్య

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారని, అలాంటి వ్యక్తిని తాను కలవడంలో రాజకీయం ఏముంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తాను దుబారా చేయడం లేదని వెల్లడించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు.

కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోదీని కలిశానని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానిని గౌరవించే విజ్ఞత తమదని, కానీ రాజకీయాల విషయానికి వచ్చినప్పుడు తాను కాంగ్రెస్ నేతను, మోదీ బీజేపీ నాయకుడు అని స్పష్టం చేశారు. అవసరమైతే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఢిల్లీకి తీసుకువెళతామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నాలుగుసార్లు కలిశామని, నిర్మలా సీతారామన్, అమిత్ షాలను కూడా కలిసినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌ను నాశనం చేశారని ఆరోపించారు. చెరువులు, కుంటలు మాయం చేశారన్నారు. నగరంలోని అపార్టుమెంట్లకు తగిన డ్రైనేజీ వ్యవస్థ లేదని ఆయన అన్నారు.



# బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

### జాకీ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదు

### కేంద్ర మంత్రి బండిసంజయ్

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో పాలన అదుపు తప్పిందని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

# బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ దేశం వదిలిపోయేలా చేస్తాం

### రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హెూలీ ప్రశాంతంగా జరగకుడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయెలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిండు.. రేవంత్ రెడ్డి గారు మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండి' అని రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు.

# సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష మెటీరియల్ అందజేత

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

ఆల్ ది బెస్ట్ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండలం కొండ భీమనపల్లి మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు,పరీక్ష మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పాటుపడుతున్న సిఎస్ చైర్మన్, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు చాలా శక్తివంతమైన వాళ్ళని, వారిలో ఉన్న శక్తిని గుర్తించి,చదువు అనే ఆయుధాన్ని చేతబట్టి, ధైర్యసహసాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పల్లెటూర్లో నుండి వచ్చే పేద విద్యార్థులకు, ప్రపంచాన్ని జయించే శక్తి ఉందని,దానికి నిదర్శనం,నేడు సమాజంలో, రాణిస్తున్న వారెనని అన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్న విద్యా వసతులను, విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 21న జరగబోయే వార్షిక పరీక్షలో ప్రతి విద్యార్థి.ఉత్తీర్ణత సాధించి అన్నారు.గతంలో ఇదే పాఠశాలలో, సోలార్ లైట్లును అందజేశానని గుర్తు చేశారు. వివిధ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందిస్తూ, నా వంతుగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు,అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గణేష్, పీటి పృధ్వి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు, ఫౌండేషన్ సభ్యులు, వట్టేపు గోవర్ధన్, శ్యామ్, ఈశ్వర్, రాంబాబు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కేసీఆర్ అసెంబ్లీకి రా...

## కృష్ణా జలాలపై చర్చ పెడదాం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# తోళ్ల పరిశ్రమలకు ప్రత్యేక భవనం నిర్మించాలి

### తోలు ఉత్పత్తిదారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### - పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



నాంపల్లి మండలంలోని చిట్టెంపాడుగ్రామాంలో నిరుపేదలుగా ఉన్న దళితులు గత 40 ఏళ్లుగా తోలు ఊనకం ఉత్పత్తి మీదనే ఆధారపడిన 40 కుటుంబాల ను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం నాంపల్లి మండలం చిట్టెంపహాడ్ గ్రామంలో సిపిఎం మండల కమిటీ పోరు బాటలో భాగంగా తోలు ఊనకం దారుల కుటుంబాలను కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి తోలును సేకరించిన ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి సరుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తంగేడి చెక్క కొరత తీవ్రంగా ఉందని కనీసం నీటి వసతి లేదని సొంత భవనం కూడా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని వారు తమ ముందు గోడు వెళ్ళబోసుకోవడము జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడు అనేక వాగ్దానాలు చేయడం తప్ప దళితులకు తోలు ఉత్పత్తిదారుల పైన కనీసం శ్రద్ధ లేదని అన్నారు. దళిత బంధు అంబేద్కర్ పేర్లు మారినై తప్ప దళితులకు వన వూరిందేమీ లేదని తెలిపారు తంగేడు చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చిట్టెంపహాడ్ గ్రామ దళితుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమలకు ప్రత్యేక భవనము నిర్మించినప్పటికీ శిధిలావస్థకు చేరిందని ప్రభుత్వము నిధులు కేటాయించి 20 లక్షలతో భవనం నిర్మాణం చేయించాలని కోరారు. తోలు ఉత్పత్తి కొనసాగించుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేకంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. తోలు ఉత్పత్తి చేసిన తర్వాత మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం లిడ్ క్యాప్ ద్వారా అవసరమైన యంత్ర పరికరాలను కూడా అందించాలని తెలియజేయడం జరిగింది. ఈనెల 24 25 తేదీల్లో నాంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని అదే విధంగా ఈనెల 28న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, రాఘవాచారి పెరుమాండ్ల కృష్ణ, బుషిపాక సాయిలు,బుషిపాక ముత్తయ్య, బుషిపాక ప్రసాద్ బుషిపాక శ్రీను, రాములు, యాదయ్య , లక్ష్మయ్య, బజారు, పెద్దయ్య , నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పంచాయతీ కార్యదర్శి ఉమారాణి.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి అన్నారు.శనివారం నడిగూడెంలో ఎంఎన్ ఆర్ఈజిఎస్ నిధులు 70 వేల రూపాయలతో నిర్మిస్తున్న పశువుల కొట్టములను పంచాయతీ కార్యదర్శి శనివారం పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. వారితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.



# నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ.

**నడిగూడెం,అక్షిత న్యూస్:**




నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఇటీవల జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన కే నరసింహ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ దస్త్రాలను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.కేసుల పని మీద స్టేషన్ కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అందుబాటులో ఉండి సేవలందించాలని సిబ్బందికి సూచించారు. నడిగూడెం,మునగాలఎస్ఐ లు అజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు మన్సూర్, జగన్నాథం, హెడ్ కానిస్టేబుల్ లావణ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గురువన్నపేట పాఠశాలను సందర్శించిన కలెక్టర్

### కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మను చౌదరి

**కొమురవెల్లిఅక్షితన్యూస్:**

శనివారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి కొమురవెల్లి మండలం గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా ఏర్పాటు చేసిన ఎఐ ఆర్టిఫిషల్ ఇంటిలీజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2002 లో ప్రారంభించిన ఎఫ్ ఎల్ ఎన్ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసి ప్రోగ్రాం ద్వారా పాఠశాల విద్యార్థుల గణిత, తెలుగు అభ్యసన సామర్థ్యం పెంచేందుకు కృషి జరుగుతుంది.దానిలో భాగంగా ఎఐ ఆర్టిఫీసీయల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేయుటకు జిల్లాలో 31 స్కూల్ ల్లను ఎంపిక చేయడం జరిగింది. వీటిలో ఈ రోజు 29 పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. 30 కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా టాయిలెట్స్, అదనపు తరగతులు,కంపౌండ్ వాల్స్ తదితర నిర్మాణాలు చేపట్టడం జరిగిందని అందుకు ఇప్పటివరకు 19 కోట్ల రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలలో చేపట్టిన నిర్మాణాలకు పెండింగ్లో ఉన్న 5 లక్షల రూపాయల నిధులను వెంటనే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు విడుదల చేస్తామని తెలిపారు.భాష పై పట్టుంటే విజయం సాధిస్తారని భాషలను సంపూర్ణంగా నేర్చుకొంటె భావవ్యక్తీకరణ ఫర్ఫెక్ట్ ఉంటుందని అన్నారు. అవతలి వారి గురించి ఆలోచించకుండా మనం చేసే పనిపై పూర్తిగా దృష్టి పెడితే విజయం సాధించవచ్చు అని అన్నారు. ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన గురించి కష్టపడితే విజయం సాధ్యమని కస్టపడి కాన్ఫిడెంట్స్ గా కష్టపడితే సివిల్స్ లో ఐనా సులభంగా విజయం సాధించవచ్చు అన్నారు.10 వతరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టును చదవడంతో పాటు హార్డ్ సబ్జెక్ట్ పై ఫోకస్ పెట్టితే 100 విజయం అసాధ్యమన్నారు. ఇష్టమైన రంగాలలో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని,వర్తా పత్రికలను చదువడం అలవాటుచేసుకోవాలని, ఈ పాఠశాలకు ప్రత్యేకంగా ఒక తెలుగు మరియు ఒక ఇంగ్లీష్ న్యూస్ పేపర్ వేయిస్తానని విద్యార్థుల ప్రతిరోజు న్యూస్ రీడింగ్ చేయాలని అన్నారు.పేరెంట్స్ టీచర్స్ తో తరచూ సమసిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ పై చర్చించాలని, విద్యార్థుల స్టేజ్ ఫియర్ పోయేలా ప్రతీ రోజు ఒక విద్యార్థితో స్టేజ్ పైన సొంతంగా ఒక విషయం పై మాట్లాడించాలని, స్కూల్ లో నేర్పిన విలువలు జీవతంతం పాటిస్తారు కాబట్టి విలువలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు అవసరమైన ప్రహరీ గోడ, 5 కంప్యూటర్ లను వెంటనే శాంక్షన్ చేస్తానన్నారు. బస్ సదుపాయం, సైన్స్ రూం, అదనపు క్లాస్ రూం విద్యార్థుల సంఖ్య పెరిగితే కట్టిస్తానని, పేరెంట్స్ పిల్లను తప్పక ప్రభుత్వ స్కూల్ కి పంపాలని, ఇప్పుడు ఇక్కడ ప్రైమరీ మరియు జెడ్పీ స్కూల్లో విద్యార్థుల సంఖ్యను 210 నుండి 400 వరకు పంపితే అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ శ్రీనివాస్ రెడ్డి,విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంఈఓ భాస్కర్,ఎంఈఓ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు



సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు కలెక్టర్ పరిశీలించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్ ఘనపూర్‌లో పర్యటనకు సంబంధించి శివుని పల్లె శివారు ప్రాంతంలో జరిగే బహిరంగ సభకు సంబందించిన ఏర్పాట్లను వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ పరిశీలించారు. ముఖ్యంగా హెలిప్యాడ్, సభస్థలి, వి. ఐ.పి పార్కింగ్, సాధారణ పార్కింగ్ ఏర్పాట్లతో భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. సీపీ వెంట డీసీపీ రాజమహేంద్రనాయక్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై వేసిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని భారాసా నాయకులు సుభాష్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడం సరికాదని, వెంటనే జగదీశ్వర్ రెడ్డి రెడ్డి పై వేసిన సస్పెన్షన్ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిని వెనక్కి తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్, బి ఆర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి చిన్న పాక రమేష్, సినియర్ నాయకులు ఆవుల సత్తయ్య యాదవ్, మహేందర్ రెడ్డి, చింటూ, చరణ్ పాల్గొన్నారు.

## గిర్ని బావి వద్ద కాల్పులు జరగలేదు ...వరంగల్ సీపీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కొమ్మాల జాతర సందర్బంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగింది. అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదు. కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటన లో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.



# రైతుల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం...!





### ఎండిన పంటలకు ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలి...!!

### సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో...!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వఅధికారులకు ముందు చూపు లేకపోవడం వలన చేతికి అందవచ్చిన వరి పంటలు ఇప్పటికే 45 శాతం పంట పొలాలు ఎండిపోయాయని...భూగర్భ జలాలు అడుగంటిపోయి... వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని... ఎండిపోయిన ప్రతి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16వ తేదీన స్టేషన్ఘన్పూర్ కు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి స్పందించి... ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ లు కోరారు. శనివారం రోజున జిల్లాలో ఎండిపోయిన వరి పంటల కు 50వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సిపిఎం జనగామ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వేల ఎకరాలలో రైతులు వరి పంటలు వేస్తే ఇప్పటికే 45% వరి పంటకు సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలం సమీపించిన ప్రభుత్వ అధికారులకు ముందుచూపు లేకపోవడం వలన నీటి ఎద్దడి ఏర్పడి భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావులు ఎండిపోయి పశువులకు సైతం పశుగ్రాసం అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయి అన్నారు. బొమ్మకూరు కన్నబోయిన గూడెం వెల్దండ తపస్ పల్లి రిజర్వాయర్ల ద్వారా మండల పంట పొలాలకు నీరు అందుతుందని కానీ ఈ ఏడాది వేసవికాలం సమీపకించక ముందే ఫిబ్రవరి మొదటి వారంలోనే రిజర్వాయర్లలో నీరు అడుగంటి పోవడం దీనితో కాలువలో నీరు బారక పూర్తిస్థాయిలో పంటలు ఎండిపోయే దశకు వచ్చాయన్నారు. ప్రభుత్వ అధికారులకు ముందు చూపు లేక రైతుల పంటలు ఎండుపోతున్నాయి అన్నారు. ఎకరానికి రైతులు 30 వేల నుండి 50 వేల వరకు పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు వేస్తే పూర్తిగా పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలు అవుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని వాగ్దానం ఇచ్చి 2 సంవత్సరాలు అవుతున్నా నేటికి హామీ నెరవేర్చాలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఈనెల 16 న స్టేషన్లు ఘనపురం పర్యటన లోపే ఎండిన పంటలను ప్రభుత్వ అధికారులు ఎనమరేషన్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపి మిగిలిన వరి పంటలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలాపురం ఎల్లయ్య, అన్నయబోయిన రాజు, భైరగోని బలరాం, ఇంజ ఎల్లయ్య, తాడెం రాములు, బుర్రి సుధాకర్, గుడికందుల బాల నరసయ్య, కర్రె రాములు, నరసింహులు, గంధ మల్ల నరసింహ స్వామి, మానేపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. 10వ తరగతిలో పది కి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా: కలెక్టర్పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లో సరుకులను బియ్యాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో కనిష్క్ వర్ధన్ మృతి...

### తండ్రి కండ్ల ముందే కుమారుడు మృతి...

### బచ్చన్నపేటలో విషాదఛాయలు....

**జనగామ/బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి**



నూతన భవనంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైన తండ్రిని కాపాడబోయి... కుమారుడు మృతి చెందిన... ఘటన జనగామ జిల్లా కేంద్రంలో... హెూలీ పండుగ రోజు జరిగింది. ఎస్సై రాజేష్, కుటుంబ సభ్యులు తెలిపినవివరాల ప్రకారం... బచ్చన్నపేట మండల కేంద్రానికిచెందిన సందెల వెంకటేశ్వర్లు, స్వప్నలకు ఇద్దరు కుమారులు. వెంకటేశ్వర్లు జనగామ ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పనిచేస్తున్నారు. పిల్లల చదువు కోసం జనగామకు వచ్చి... కుర్మవాడలో ఉంటున్నారు. వీరి పెద్దకుమారుడు కనిష్క్ వర్ధన్ (12)సెయింట్ పాల్స్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్నాడు. సిద్దిపేట రోడ్డులోనిబ్రాహ్మణవాడలో వీరి నూతన ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు ప్రతిరోజూ కుమారులతో కలిసి ఇంటికి వాటర్ క్యూరింగ్‌చేసి వచ్చేవారు. హెూలీ పండుగ నేపథ్యంలో పాఠశాలకు సెలవు కావడంతోఉదయమే తండ్రీ, ఇద్దరు కొడుకులు నూతన ఇంటి వద్దకు వెళ్లారు. వాటర్ క్యూరింగ్‌చేసే క్రమంలో వెంకటేశ్వర్లు విద్యుత్ షాక్కు గురై పడిపోయాడు. గమనించినకుమారుడు కనిష్క్ వర్ధన్ తండ్రిని పక్కకు నెట్టేసే క్రమంలో కరెంట్ షాక్కు గురైఅక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే చిన్నకుమారుడు కేకలు వేయడంతోఅక్కడే ఉన్న వేద పండితులు ప్రసాదశర్మ పరుగున వచ్చి కర్రతో తండ్రీ కొడుకులను విడదీశాడు. ఇరువురికి సీపీఆర్ చేసినా... కనిష్క్ వర్ధన్ను కాపాడలేకపోయారు. అంబులెన్స్లో ఇద్దరిని జిల్లా ఆస్పత్రికి తరలించగా, కుమారుడు మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించి, తండ్రికి చికిత్స చేశారు. కళ్లెదుటే కుమారుడు మృతి చెందడంతో వెంకటేశ్వర్లు కుటుంబం కన్నీరుము న్నీరుగా విలపించాడు. సెయింట్ పాల్స్‌స్కూల్ ప్రిన్సిపాల్ మరిచా జోసెఫ్ బాలుడి మృతికి నివాళులర్పించారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో వారి స్వగృహం నందు మృతదేహాన్ని ఐదు గంటల పాటు ఉంచడంతో స్థానికులు కుల బంధువులు బంధుమిత్రులు విద్యార్థికి నివాళులర్పించి... కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంతిమయాత్రలో కొనసాగారు.

## కక్కిరేణిలో సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ...

### 18 డిమాండ్లతో గ్రామ సమస్యలపై కరపత్రం తీసిన సిపిఎం..

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర పోస్టర్ మరియు గ్రామ సమస్యలపై తీసిన కరపత్రాన్ని ఎర్రగడ్డ సెంటర్ లో ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రజా చైతన్య పాదయాత్ర బృందం సభ్యులు వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ కక్కిరేణి గ్రామంలో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వ , అధికారులు విఫలమయ్యారని నలదిక్కుల రోడ్లు ఉన్న బీటీ





రోడ్లు లేవని , బస్సు రావాలన్నా రోడ్డు బాలేదని కారణాలు వెతుకుతూ ఇన్ని రోజులు కాలయాపన చేశారని , 4 అంగన్వాడి కేంద్రాలకు మరియు మహిళా సంఘం , పోస్ట్ ఆఫీస్ కు స్థలము , భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని అలాగే కోటి 90 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా ప్రారంభించలేదని, గంగాదేవి గుడి వద్ద బ్రిడ్జికి అదనపు ఖానా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని అలాగే కక్కిరేణి , రంగమ్మ గూడెం మధ్య ఈదులగుపై కల్వర్టు కోసం గుణాలు వేసి వదిలేశారనీ, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ మెట్లు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలపై అర్జీ పెట్టే విధంగా గ్రామపంచాయతీ ముందు ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటుకు కృషి చేయాలని స్పెషల్ అధికారులు కోరారు. ఈనెల 23 నుండి 28 వరకు 24 గ్రామాలు 132 కిలోమీటర్లు ఆరు రోజులపాటు నిర్వహించే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల మహిళలు , కార్మిక , కర్షక యువజన , విద్యార్థి ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య , చింతల నరేందర్ , నడిగోటి శీను , ఉపాధి కూలీలు యాదమ్మ , ధనమ్మ రేణుక జయమ్మ , పద్మ , నిర్మల ,మంగమ్మ , కేతమ్మ , అండాలు , భార్గవి రాధ మంజుల , అంజమ్మ , మల్లమ్మ , పోచమ్మ , లక్ష్మమ్మ , తదితరులు పాల్గొన్నారు...

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# అమెరికా సుంకాల వేటు..
# మోడీ సర్కారు లొంగుబాటు

**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ఎన్నిక తర్వాత అమెరికా కాంగ్రెస్ సమావేశాలలో చేసిన ప్రథమ ప్రసంగంలో సుంకాల విధింపు గురించి హెచ్చరిక చేశారు. ఆయన ఉద్దేశంలో అమెరికా వాణిజ్య విధానాలను అవకాశంగా తీసుకుని లాభపడుతున్నాయనుకుంటున్న దేశాలకు ఈ బెదిరింపు వర్తిస్తుందన్నారు. ఆయన జాబితాలో కెనడా, మెక్సికో, చైనా, బ్రెజిల్ ఇతర యూరోపియన్ దేశాలతో పాటు ఇండియా కూడా వుంది. అమెరికా ఉత్పత్తులపై దారుణంగా సుంకాలు విధిస్తున్న దేశాలలో ఇండియా ఒకటని ఇటీవల కాలంలో ట్రంప్ పదే పదే పేరెత్తి చూపించారు. 'ఇండియా సుంకాల సామ్రాట్' అని కూడా ఆయన పేరు పెట్టారు. ఏప్రిల్ 2 నుంచి తాను దెబ్బకు దెబ్బ తరహా సుంకాలు విధిస్తానని బెదిరింపు జారీ చేశారు. కెనడా నుంచి వచ్చే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై దాంతోపాటే మెక్సికో, చైనాల నుంచి వచ్చే వివిధ రకాల సరుకులపైనా అమెరికా అదనంగా 25 శాతం సుంకం ప్రకటించింది.**

ఈ ప్రభావానికి గురైన ఆ దేశాలు ఇందుకు తీవ్ర ప్రతికూలత చూపించాయి. ఎందుకంటే అంతకు ముందు కాలంలో అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలకూ ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటివో) నిబంధనలకు కూడా అమెరికా చర్య వ్యతిరేకంగా వుంది. కనుకనే మెక్సికో, చైనా, అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు విధించాయి. కెనడా కూడా అదే ఆలోచన వున్నట్టు ప్రకటించింది. అయితే ఇండియా మాత్రం ఈ దేశాల వలె గాక పిరికితనం చూపించింది. అమెరికా ఉత్పత్తులపె సుంకాలు గణనీయంగా తగ్గించడానికి ఇండియా ఒప్పుకుందని అధ్యక్షుడు ట్రంప్ చెప్పుకుంటున్నా భారత ప్రభుత్వం ప్రతిస్పందించకుండా వుండిపోయింది. భారత వాణిజ్య ఒప్పందాలలో సుంకాల సరళీకరణ ఒక భాగంగా వుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పేర్కొన్నారు. దౌత్యపరమైన పరిభాషను పక్కనపెట్టి చూస్తే దీని సారాంశం ఒకటే. అమెరికా ఒత్తిడికి ప్రభుత్వం లొంగిపోయిందన్నమాట. కేంద్ర బడ్జెట్‌లో ఈ లొంగుబాటుకు నిదర్శనం కనిపిస్తుంది. హార్లీ డేవిడ్సన్ మోటారు సైకిళ్ల పైనా, బౌర్బన్ విస్కీ పైన, విద్యుత్ వాహనాలు, మద్యపానీయాలపైన సుంకాలు తగ్గించడమే అందుకో నిదర్శనం.




### మౌన ముద్రతో ఆమోదం

మళ్లీ ఎన్నికైన ట్రంప్‌ను అభినందించడానికి పరిగెత్తిన కొద్దిమంది విదేశీ నాయకులలో ప్రధానమంత్రి మోడీ వున్నారు. అదేదో మోడీ నాయకత్వానికి గుర్తింపు అన్నట్టు బిజెపి, దాని మీడియా మిత్రులూ చిత్రించారు. అయితే ట్రంప్ పొగడ్తల వెనక మన చెయ్యి మెలిపెట్టిన తీరేంటో సంయుక్త పత్రికా గోష్టిలో తెలిసి వచ్చింది. అమెరికా ఉత్పత్తులపై భారత సుంకాలను ట్రంప్ తీవ్రంగా విమర్శించినా మోడీ మాత్రం గమ్మున వుండిపోయారు.సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా పని చేస్తున్నట్లు వచ్చిన సంయుక్త ప్రకటన తోటే భారత ప్రభుత్వం ఊరట పొందింది. సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు జరపడం ద్వారా భారత దేశం అమెరికా సుంకాల వేటు తప్పించుకోవచ్చని బిజెపి సర్కారు భావిస్తున్నది.
అయితే ఆ ప్రతిపాదిత సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అసలైన స్వభావం ఏమిటో అమెరికా వాణిజ్య మంత్రి హెవార్డ్ లుత్నిక్ మీడియా గోష్టితో తేలిపోయింది. వాణిజ్యంలో పెద్దదేదో సాధించేందుకు అమెరికా, భారత్‌లు లక్ష్యం పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఆ ఒప్పందం మొత్తాన్ని దృష్టిలో పెట్టుకుని చూడాలిగాని ఒక్కో సరుకునూ విడివిడిగా చూడకూడదని పేర్కొన్నారు. ఇండియా తన వ్యవసాయ మార్కెట్లలో ప్రవేశం కల్పించాలని ఎలాంటి అస్పష్టత లేకుండా ఆయన తేటతెల్లంగానే చెప్పేశారు. బిటిఎ ద్వారా అమెరికా కోరుకుంటున్నది కేవలం సుంకాలలో రాయితీలు మాత్రమే కాదు. మరింత విస్తృతమైన మార్పులు కోరుతున్నది. వ్యవసాయ సబ్సిడీల తగ్గింపు, ప్రభుత్వ ధాన్య సేకరణలో అమెరికా కంపెనీలకు అవకాశమివ్వడం, అమెరికా ఔషధ కంపెనీలకు మేలు కలిగేలా పేటెంటు చట్టాల సవరణ, సమస్త డేటా బేషరతుగా ఇచ్చిపుచ్చుకోవడాలు%ా%అన్నిటినీ కోరుతున్నది. అమెరికాలో భారత వాణిజ్య మంత్రిని కలుసుకున్న తర్వాతనే లుత్నిక్ ఈ వ్యాఖ్యలు చేశారని గమనంలో వుంచుకోవాలి.

### వినాశకర పర్యవసానాలు

బిటిఎ ద్వారా వ్యవసాయ మార్కెట్లలో అమెరికా కంపెనీలకు ప్రవేశం కల్పించడం, సుంకాల తగ్గింపు దేశంపై చాలా వినాశకర ఫలితాలకు దారితీస్తుంది. దేశంలో దాదాపు 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. భారత మార్కెట్లలో అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను రాయితీలతో అనుమతించడమంటే–ఇప్పటికే సుదీర్ఘ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న అసంఖ్యాకమైన మన ప్రజలను వినాశనం వైపు నెట్టడమే అవుతుంది.అదే రీతిలో భారతీయ పేటెంటు చట్టాలను సడలించడం, దేశీయ పరిశ్రమలను ప్రత్యేకించి ఔషధ పరిశ్రమను చావు దెబ్బ కొట్టడమే అవుతుంది. ఎందుకంటే అమెరికా కంపెనీల భయానక మార్కెట్ ధరలతో పోలిస్తే మన మందుల పరిశ్రమ అందుబాటు ధరలలో మందులు తయారు చేస్తున్నది. ఇక ట్రంప్ విశ్వసనీయ మిత్రుడైన ఎలాన్ మస్క్ తయారు చేసే టెస్లా ఆటోమొబైళ్ల ప్రవేశాన్ని సుగమం చేయడానికే విద్యుత్ వాహనాలపై సుంకాల తగ్గింపు ఉద్దేశితమైంది.అమెరికాకూ దాని బలవంతపు ఎత్తుగడలకూ భారత ప్రభుత్వం అంతకంతకూ వత్తాసుదారుగా మారుతున్నదనే వాస్తవం పదే పదే విదితమవుతున్నది. అక్రమ వలసదారులైన భారతీయుల మొదటి బృందాన్ని సంకెళ్లు తగిలించి అవమాన కరంగా అమెరికా సైనిక విమానంలో తరలించినపుడు విదేశాంగ మంత్రి మాత్రం స్త్రీలు, పిల్లల పట్ల అలా వ్యవహరించలేదని కితాబునిచ్చారు. సంకెళ్లు వేయడం, గొలుసులతో కట్టడం మామూలుగా వుండే ప్రామాణిక పద్ధతులేనని సిగ్గు లేకుండా అమెరికా చర్యలకు సమర్థనగా వంత పాడారు. ప్రజల్లో తీవ్ర నిరసన, ఆగ్రహం వ్యక్తమైన తర్వాత మాత్రమే ప్రభుత్వం ఒక్క మొక్కుబడి ప్రకటన జారీ చేసింది. ఈ విషయం అమెరికా అధికారుల దృష్టికి తెస్తామని అధికార ప్రతినిధితో చెప్పించి సరిపెట్టింది. అందరూ ఆశించినట్టు బలమైన ఖండన గానీ, నిరసన తెల్పడం గానీ జరగనే లేదు.

### చిన్న దేశాల కన్నా హీనంగా

బిజెపి ప్రభుత్వం ఇలా లొంగుబాటు ధోరణి ప్రదర్శించగా చిన్న దేశాలైన మెక్సికో, కొలంబియా వంటివి కూడా తమ దేశ పౌరులను ఇలా అవమానకరంగా పంపించడం పట్ల గట్టి నిరసన ప్రకటించాయి. ఉదాహరణకు కొలంబియానే తీసుకుంటే అమెరికా సైనిక విమానాలకు ప్రవేశం నిరాకరించి తన స్వంత సైనిక విమానాలనే పంపించింది. సుంకాల విషయంలో బిజెపి ప్రభుత్వం మోస పూరితంగా వ్యవహరిస్తున్నది. బహుళ ధృవ ప్రపంచ సమస్యల పట్ల అమెరికా ప్రభుత్వ వైఖరి భారత దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే వుందని విదేశాంగ మంత్రి లండన్ పర్యటనలో ప్రవచించారు.

## లారీ డ్రైవర్ల ఆధ్వర్యంలో జాతరలో మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో ఐదు రోజులు పాటు తిరణాల, ఎద్దుల పందెములతో పాటు, అట పాటల సాంస్కృతిక కార్యక్రమాల ను చూడటానికి చాలామంది భక్తులు వివిధ గ్రామాల నుంచి వస్తూ ఉంటారు. వేసవికాలం కావడంతో అక్కడికి వచ్చిన ప్రజలకు నీళ్ల విషయంలో ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండాలని అందులో భాగంగా శనివారం రోజు నాలుగువ రోజు జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి కల్యాణం సందర్భంగా జయహెూ రథసారథి లారీ డ్రైవర్ల యూనియన్ వ్యవస్థాప అధ్యక్షులు వాసు వేలేటి కె ఆదేశాల మేరకు మంచి నీటి ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఇట్టి కార్యక్రమం తెలంగాణ ఇంచార్జ్ పులి ఉపేందర్ సారద్యం లో ,చింతలపాలెం మండల ఇన్చార్జ్ తుపాకుల సాయిఆధ్వర్యంలో మంచినీటి సరఫరా చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మేళ్లచెరువు మండల ఇన్చార్జ్ వెల్లుట్ల శేషు మరియు దొండపాడు గ్రామ లారీ డ్రైవర్స్ ఉపతల మధు(గ్రూప్ అడ్మిన్),రామశెట్టి శ్రీను, షేక్ ఇలియాస్, చింతకాయల కోటి, వీర్ల మంగయ్య, కొండ రమేష్ పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్ళ అరెస్ట్

**మిర్యాలగూడ మార్చి 15 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం జంకు తండా శివారులోని ఇండస్ట్రియల్ స్టేట్ ఏరియా ఖాళీ ప్రదేశంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారంతో శనివారం పోలీసులు వెళ్లి ఐదుగురిని అదుపులోకి తీసుకుని నగదు 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వచ్చిన సమాచారంపై వెళ్లి చూడగా అక్కడ ఐదుగురు వ్యక్తులు డబ్బులు పెట్టుకుని అందర్ బాహర్ పేకాట ఆడుతుండగా పట్టుకుని వారు ఆటలో పెట్టుకున్న నగదు 3,500 రూపాయలు, నాలుగు సెల్ ఫోన్లు, 52 ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

# బాల్యం నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన కల్గి ఉండాలి





## కొడారి వెంకటేష్ వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకొని, మోసాలకు గురి కాకుండా ఉండాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం–2025"అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఎం.ఆర్.పి. రేటు కంటే ఎక్కువ చెల్లించరాదని, దాని తయారు చేసిన తేదీ, పనిచేసే తేదీ, బ్యాచ్ నెంబర్ చూసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా దానికి సంబంధించిన బిల్లును అడిగి తీసుకోవాలని ఆయన కోరారు."1986, మరియు 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలపై" ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. అనంతరం వినియోగదారులను చైతన్య పరిచే "వినియోగదారుల హక్కుల కరపత్రం" ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జూన్ విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జి. చంద్రశేఖర్ రెడ్డి, మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి బోగ గణేష్, ఉపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకున్నా

## భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి

**అక్షిత ప్రతినిధి :**

భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టీమ్ ఇండియాలో సుపరిచితమైన పేరు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యశస్వి జైస్వాల్ స్థానంలో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. జట్టులోకి వచ్చినందుకు అతను సెలెక్టర్లు , కెప్టెన్ రోహిత్ శర్మ నుండి విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయితే, అతను ఆటతీరుతో అందర్నీ ఆకట్టుకున్నాడు. జట్టు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ నుంచి టీమిండియా ముందుగానే నిష్క్రమించిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని అతను వెల్లడించిన షాకింగ్ విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈ సమయంలో అతను తన జీవితంలోని కొన్ని కఠినమైన అనుభవాలను పంచుకున్నాడు. టోర్నమెంట్ నుంచి



భారత్ నిష్క్రమించిన తర్వాత, భారతదేశానికి తిరిగి రావద్దని తనను హెచ్చరించారని, చెన్నైలోని తన ఇంట్లో వారిని కూడా బెదిరించినట్లు వరుణ్ వెల్లడించాడు. 'ఇది నాకు చెడ్డ సమయం' అని వరుణ్ ఒక యూట్యూబ్ షోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచ కప్‌కు ఎంపిక కావడానికి నేను న్యాయం చేయలేకపోతున్నానని భావించి నేను నిరాశకు గురయ్యాను. నేను ఒక్క వికెట్ కూడా తీయలేకపోయానని బాధపడ్డాను. ఆ తర్వాత మూడు సంవత్సరాలు నన్ను ఎంపిక చేయలేదు. కాబట్టి, నా అరంగేట్రం కంటే జట్టులోకి తిరిగి వచ్చే మార్గం చాలా కష్టమని నేను భావిస్తున్నాను. 2021 %u%20 ప్రపంచ కప్ తర్వాత జట్టు నుండి తొలగించిన తర్వాత తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగిసిపోవచ్చని వరుణ్ భావించినట్లు తెలిపాడు. రెండవ అవకాశం లభిస్తుందనే హామీ లేకుండా తాను ఎలా మార్పును ఎదుర్కోవలసి వచ్చిందో.. కష్టపడి పనిచేయాల్సి వచ్చిందో వివరించాడు. '2021 సంవత్సరం తర్వాత నేను నా గురించి చాలా విషయాలు మార్చుకోవాల్సి వచ్చింది. నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకోవలసి వచ్చింది. గతంలో నేను ఒక సెషన్‌లో 50 బంతులు ప్రాక్టీస్ చేసేవాడిని, తర్వాత దాన్ని రెట్టింపు చేశాను. సెలెక్టర్లు నన్ను తిరిగి పిలుస్తారో లేదో తెలియకపోవడం కష్టంగా ఉంది. మూడవ సంవత్సరం తర్వాత, అంతా అయిపోయిందని నాకు అనిపించింది. మేము ఐపీఎల్ గెలిచాము, ఆపై నాకు కాల్ వచ్చింది. దీనితో నేను చాలా సంతోషించాను అని తెలిపాడు.

# ఇంగ్లాండ్ సిరీస్‌లో రోహిత్ కెప్టెన్‌గా కొనసాగేనా?

**అక్షిత ప్రతినిధి :**

ఇటీవల రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు భారత జట్టు జూన్‌లో మైదానంలోకి అడుగుపెడుతుంది. అది ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే రోహిత్ శర్మ ఈ పర్యటనలో టీం ఇండియా తరఫున ఆడతాడా.. ఆ సమయంలో అతడు కెప్టెన్ గా వ్యవహరిస్తాడా లేదా ? అతని కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది కాబట్టి ఈ ప్రశ్నలన్నీ తలెత్తుతున్నాయి. ఈ పర్యటన సందర్భంగా రోహిత్ టెస్ట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇటీల తన రిటైర్మెంట్ వార్తలను తిరస్కరించారు. ఇప్పుడు అతని కెప్టెన్సీ గురించి కూడా ఒక కీలక అప్ డేట్ వచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ కెరీర్‌లో ఒక పెద్ద మలుపు తిరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. రోహిత్ శర్మ మరో పెద్ద పర్యటనకు జట్టును కెప్టెన్‌గా నియమించడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి, దాని సెలక్షన్ ప్యానెల్ సపోర్ట్ దక్కించుకున్నాడు. దీని అర్థం ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం వల్ల రోహిత్ టెస్ట్ కెరీర్ కొనసాగుతుందని అర్థం అవుతుంది. 2024-25 ఆస్ట్రేలియా పర్యటనలో టీం ఇండియా 3-1 తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమయంలో రోహిత్ ప్రదర్శన పై విమర్శలు వచ్చాయి. రోహిత్ సిరీస్ చివరి మ్యాచ్‌లో ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడంతో ఈ సిరీస్ ముగిసిన వెంటనే అతను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతాడని అభిమానుల్లో పుకార్లు వ్యాపించడం ప్రారంభించాయి. కొంతమంది సీనియర్లు కూడా రోహిత్ టెస్ట్ ఫార్మాట్‌ను విడిచిపెట్టాలని భావించారు. కానీ రోహిత్ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ ఒక పెద్ద ప్రకటన ఇచ్చాడు.

# ఈసారి మరింత బలంగా టైటాన్స్

## మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేసిన గుజరాత్

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్లో 2022లో ప్రవేశించిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. కొద్ది కాలంలోనే తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆడిన తొలి సీజన్ లో నే విజేతగా నిలిచిన టైటాన్స్.. తర్వాత సీజన్లో రన్నరప్ గా నిలిచింది. ఇక గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంలో నిరాశపర్చింది. తొలి రెండు సీజన్లలో అటు బ్యాట్, ఇటు బంతితో కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా జట్టును ముందుకు నడిపించాడు. గత సీజన్ లో అతను వెళ్లిపోవడంతో శుభమాన్ గిల్ సారథ్య బాధ్యతలు మోశాడు. ఇక గతేడాది మెగావేలంలో తాము ఎక్కడైతే బలహీనంగా ఉన్నామో, అక్కడ ఫోకస్ పెట్టి, మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేయడం ప్లస్ పాయింట్. పేపర్ పై చూస్తే చాలా బలంగా కనిపిస్తున్న టైటాన్స్, మైదానంలో అలాంటి ప్రదర్శన చేయాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. గతేడాది మెగావేలం సందర్భంగా కొంతమంది కీలక ప్లేయర్లను వదిలేయక తప్పలేదు. డేవిడ్ మిల్లర్, మోహిత్ శర్మ, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్ లాంటి వాళ్లను రిలీజ్ చేసి, వేలంలో జోస్ బట్లర్, కగిసో రబాడ, గ్లెన్ ఫిలిప్స్ లతో పాటు కొంతమందిని కొనుగోలు చేసింది. జట్టు బ్యాటింగ్ విషయానికొస్తే కెప్టెన్ గిల్, బట్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్ లతో పటిష్టంగానే ఉంది. ఆల్ రౌండర్ గా రషీద్,వాషింగ్టన్ సుందర్ అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ సత్తా చాటగలరు. ఇక బౌలింగ్ విషయానికొస్తే భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మలతోపాటు విదేశీ ప్లేయర్లు రబాడ, గెరాల్డ్ కొయెట్జీలతో బలంగా కనిపిస్తోంది. సరైన కూర్పుతో ముందుకు వెళితే నాకౌట్ లోకి ఈజీగా వెళ్లగలుగుతుంది. వేలానిక ముందు మిల్లర్ ను రిలీజ్ చేసి టైటాన్స్ తప్పు చేసిందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మిడిలార్డర్లో తను వేగంగా పరుగులు సాధించి, ఒంటిచేత్తో మ్యాచ్ ను మలుపు తిప్పగల సామర్థ్యం అతని సొంతం. అలాంటి ప్లేయర్ ప్రస్తుతం జట్టులో లేడు. అయినప్పటికీ టాపార్డర్ లో మాత్రం బట్లర్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లతో ప్రమాదకరంగా ఉంది. అతను స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ప్రత్యర్థులకు గడ్డు కాలమే. ఏదేమైనా మరోసారి ఈ సీజన్ లో టాప్-2లో ఉండాలని ఆ జట్టు టార్గెట్ పెట్టుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

గుజరాత్ టైటాన్స్ పూర్తి స్క్వాడ్:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, గ్లెన్ ఫిలిప్స్, షారుక్ ఖాన్, రాహుల్ తేవాటియా, నిషాంత్ సింధు, షెర్ఫేన్ రూథర్ ఫర్డ్, మహిపాల్ లోమ్రోర్, రషీద్ ఖాన్, సాయి కిషోర్, అర్షద్ ఖాన్, జయంత్ యాదవ్, కరీం జనత్, వాషింగ్టన్ సుందర్, కుమార్ కుషాగ్ర, అనుజ్ రావత్, జోస్ బట్లర్, గెరాల్డ్ కోయెట్జీ, మనవ్ సుథార్, గుర్నూర్ బ్రార్, ఇషాంత్ శర్మ, కగిసో రబాడ, కుల్వంత్ ఖేజ్రోలియా, ప్రసిద్ కృష్ణ, మహ్మద్ సిరాజ్.



# ఈవీ చార్జింగ్ స్టేషన్లకు ప్రోత్సాహమేది?..

## దబ్బులు చెల్లించినా పరికరాలివ్వని విద్యుత్ సంస్థలు

## కొత్త స్టేషన్ల ఏర్పాటుకు డిస్కమ్‌ల మెకాలడ్డు

## ఆఫీసుల చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అంతకంతకూ పెరుగుతున్నా, ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటులో ప్రోత్సాహం కరువైంది. ముఖ్యంగా విద్యుత్తు సంస్థలే మోకాలడ్డుతున్నాయి. రాష్ట్రంలోని పెట్రోల్ బంకుల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ..విద్యుత్ సంస్థలు మాత్రం సహాయ సహకారాలు అందించడం లేదు. ఈ మేరకు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ, చార్జ్‌జోన్, నయారా, అదానీ, జియో వంటి సంస్థలు ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకున్నాయి. హైదరాబాద్ సహా జిల్లా కేంద్రాలు, చిన్న పట్టణాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 300 స్టేషన్ల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. ఈ స్టేషన్ల ఏర్పాటుకు అవసరమయ్యే ట్రాన్స్‌ఫార్మర్లు, ఉపకరణాలు, పరికరాలను డిస్కమ్‌లే సరఫరా చేయాల్సివున్నది. ఈ స్టేషన్ల కోసం 63 కేవీఏ, 100 కేవీఏ, 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు, కేబుళ్లు, ఏబీ స్విచ్ బోర్డు వంటి పరికరాలను డిస్కంలు సరఫరా చేయాలి. వాటికి కావాల్సిన నగదును కంపెనీలు చెల్లించాక డిస్కమ్ స్టోర్స్ నుంచి ఆయా సంస్థలకు వాటిని అందజేయాలి. ఇందుకు సంబంధించి 3 నెలల క్రితమే ఒక్కో సంస్థ రూ.3.5 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు నగదును డిస్కమ్‌లకు చెల్లించాయి. నిబంధనల ప్రకారం మూడు రోజుల్లో పరికరాలను అందించాల్సి ఉన్నది. 15 రోజుల్లో బిగించాలి. కానీ మూడు నెలలు దాటినా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలను డిస్కమ్‌లు సరఫరా చేయడమే లేదు. దీంతో ఆయా సంస్థల ప్రతినిధులు డిస్కమ్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా కనీస స్పందన కరువైంది. ఈ ప్రభావం అంతిమంగా ఈవీ వాహన వినియోగదారులపై పడుతున్నది. పలుచోట్ల స్టేషన్లు లేక చార్జింగ్ చేసుకోలేక వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ఈవీ వాహనదారులు తమ ఇంటిలోనే చార్జింగ్ పెట్టుకుంటున్నారు. ఇది ప్రమాదం అని తెలిసిన సరిపడ చార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో ఇంట్లో విద్యుత్‌తో సరిపెట్టుకుంటున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# భారత్‌లో టెస్లా రెండు మాడళ్లే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్‌లో అడుగుపెట్టబోతున్న అంతర్జాతీయ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా.. ఇక్కడి మార్కెట్లో కేవలం రెండు మాడళ్లను మాత్రమే విక్రయించబోతున్నట్లు తెలుస్తున్నది. వీటిలో మాడల్ వై, మాడల్ 3 ఉండనున్నాయని ఇండస్ట్రీ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. మూడో అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెటైన భారత్‌లో తన కార్యకలాపాలు విస్తరించడానికి మస్క్.. ఇక్కడే యూనిట్‌ను నెలకొల్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు, గతేడాది దేశీయంగా లక్ష యూనిట్ల ఈ-కార్లు అమ్ముడయ్యాయి. ప్రస్తుతం టాటామోటర్స్, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్స్ పలు మాడళ్లను విక్రయిస్తుండగా..తాజాగా మహీంద్రా, మారుతి, హ్యుందాయ్‌లు సైతం అందుబాటులోకి తెచ్చా యి. భారత్‌లో ఈవీల వినిమయం ఊపందుకుంటున్నదని, 2023లో 6.39 శాతంగా ఉన్న మార్కెట్ వాటా ఆ తర్వాతి ఏడాదిలో 7.46 శాతానికి చేరుకున్నది.



# ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి ఆధ్వర్యంలో నిరవధిక నిరసన దీక్షలు

## యస్ సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, విగ్రహాల వద్ద ఎమ్ ఆర్ పి యస్,ఎం.ఎస్.పి. అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ, మిట్ట గనుపుల మోసయ్య మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాఅధికారప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,లు దీక్షలనుప్రారంభించి మాట్లాడుతూ..ఎస్సీవర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నాడని, దీనికి సాక్ష్యం నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీద నిలబడకపోవడమని తెలియచేయడం జరిగింది. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కదా అని ప్రశ్నించారు. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది. మాదిగలను, మాదిగ ఉపకులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదని హెచ్చరించడం జరిగింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో మాదిగలు తాడో పేడో తేల్చుకునే రోజు అతి దగ్గర్లో ఉందని హెచ్చరించడం జరిగింది. ఇప్పుడు మా నిరసన దీక్షలు టెంట్ కిందనే ఉన్నవని, భవిష్యత్తులో మాదిగల నిరసనకార్యక్రమాలు రోడ్ల మీదకు వచ్చేలా రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాతకొట్ల ప్రకాష్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు, మండల అధ్యక్షులు గంట పొంగు నాగరాజు, ఎమ్ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మొలుగూరి గోపి గారు, ఎమ్ యస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ, వి హెచ్ పి యస్ రాష్ట్ర నాయకురాలు రావి స్నేహలత చౌదరి, మండల అధ్యక్షుడు నూక పొంగు గురవయ్య, రత్నవరం, వేణుగోపాలపురం, కేశవపురం ఎమ్ ఆర్ పి యస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మొలుగూరి నరసింహారావు, సంపతి లక్ష్మీనారాయణ, పేరెల్లి నరేష్, కందుకూరి తరును, కాంపాటి ప్రతాప్, ఆకారపు కొండలు, కిన్నెర రాజీవ్ గాంధీ, తదితరులుపాల్గొన్నారు.

# అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలి

**పెండింగ్ సమస్యలపై మార్చి 16,17తేదీల్లో జిల్లా కేంద్రంలో వంటా వార్పు, ధర్నా జయప్రద చేయండి**

**సీఐటీయు మండల కన్వీనర్ గొరిగె సోములు**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పియం శ్రీ మొబైల్ సెంటర్స్ మరియు నూతన జాతీయ విద్యా విధానంను తక్షణమే ఉప సంహరించు కోరాలని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామాన్నపేట ఐసీడీఎస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీన్ కుమార్ కు అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కు గత ప్రస్తుత ప్రభుత్వ హామీలు కోర్టు తీర్పులు గ్రాడ్యూటీ, పర్మినెంట్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ప్రయివేటీకరణలో భాగంగా పీఎం శ్రీ మొబైల్స్ అంగన్వాడి కేంద్రలని, నూతన జాతీయ విద్యా విదానం చట్టం తెచ్చింది. వీటి అమలులో భాగంగా పీఎం శ్రీ పథకాన్ని 28 జిల్లాల్లో 58కేంద్రాలను పేస్-1కింద ప్రారంభిస్తామని విద్యా శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఇది అమలు జరిగితే ఐసీడీఎస్ స్వతంత్రంగా ఉండదు. ఐసీడీఎస్ మూపడే పరిస్థితి వస్తుంది. వీటితో పాటు అంగన్వాడిల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 17,18 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే48గంటల ధర్నా, వంటా వార్పు కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,సీఐటీయ నాయకులు నకిరేకంటి రాము,అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత,సువర్ణ,వి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కాన్షిరాం 91వ జయంతి వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



బహుజన నాయకులు ప్రజాసంఘాల వారి ఆధ్వర్యంలో కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి 91వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసినారు.బహుజన సమాజ్ పార్టీ నిర్మాత రామదాసియా శిక్కు చమార్ కులస్తులైన తేల్‌సింగ్ బిషన్‌సింగ్ కౌర్ లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్‌పూర్ గ్రామంలోజన్మించాడు.జ్యోతిరావ్ ఫూలే ఛత్రపతి సాహు మహరాజ్ పెరియార్ ఇవి రామస్వామి నాయకర్ నారాయణ గురు అంబేద్కర్‌ల ప్రబోధాలను రాజ్యాధికారం వైపు నడిపి విజయాలు సాధించాడు.తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు.తన తల్లికి ముప్పై పేజీల ఉత్తరం రాస్తూ ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను.నా కోసం మీరు వెతకవద్దు అంటూ బయటికి వెళ్లి చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు. 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. ఒక ఓటు-ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు.నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటు అసెంబ్లీకి నడువు.నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి. ప్రజల భూమి మీద ప్రజలకు హక్కులేదా? అనేవాడు. కులాన్ని కులంతోనే జయించాలని కులాన్ని రాజకీయ ఆయుధంగా వాడుకున్నాడు. యూపిలోని చమార్లనే పునాదిగా చేసుకొని పంజాబ్ హర్యానా హెచ్ బసవయ్య బహుజన సమాజ్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు మట్టే గురుమూర్తి దామల సత్యం ఎన్ స్టూడియోస్ అధినేత నందిగామ రాజ్ కుమార్ ప్రవేట్ టీచర్స్ వ్యవస్థాపకులు కొరకప్పు రామారావు మనోజ్ రవి శ్రీనివాస్ వెంకట్ నాగేష్ వీరబాబు వాసు తదితరులు పాల్గొన్నారు.

# 26వ తేదీన..చలో ఢిల్లీ గోడ పత్రిక ఆవిష్కరణ..

## భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి..

## సి ఏ పి ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు జెర్రిపోతుల పరశురామ్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కవి గాయకులు మాపల్లె శంకర్ అధ్యక్షతన శనివారం.నిర్వహించిన కార్యక్రమంలో ఈ నెల 26వ తేదిన చలో ఢిల్లీ కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఏ పి ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు డా"జెరిపోతుల పరశురామ్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్బిఐ ని సృష్టించి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన మహనీయుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అలాంటి మహనీయుని చిత్రాన్ని కరెన్సీ నొట్ల పై ముద్రిచాలని తమ న్యాయమైన డిమాండును కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకొని అమలు పర్చాలని డిమాండ్ చేసారు.అదే తరుణంలో గత 15 సంవత్సరాలనుండి జరుగుతున్నా ఈ పోరాటంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో ఇప్పటికే 19 సార్లు ధర్నా , నిరసన కార్యక్రమాలు నిర్వహించామని ఇక ఉపేక్షించేదిలేదని మార్చ్ 26 న తలపెట్టే వందలాది మంది కళాకారులతో తమ న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చుకునే దిశలో భాగంగా ధూంధాం నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమానికి వందలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ గ్యార యాకన్న,దళిత బహుజన నాయకులు రషీద్ భాయ్,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకుబత్తి ప్రవీన్, బి ఆర్ ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య,కాంగ్రెస్ నాయకులు అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్,తొండా వెంకన్న,పండి గణేష్,స్వామి,రమేష్,శ్రీను డీ ఎస్ ఆర్ నాని,తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులు చదువులో రాణించాలి.

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



విద్యార్థులు చదువులో రాణించి బంగారు భవిష్యత్తును ఏర్పరచుకోవాలని యుఎస్ఎఫ్ఐ (భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్) దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు పాపగారి నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చదివే విధానం, వారి యొక్క పరిస్థితులు, స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువులో రాణించాలంటే ప్రణాళికబద్ధంగా ముందుకు పోవాలని, రాయపోల్ జిల్లా పరిషత్ పాఠశాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు స్పష్టమవుతుందన్నారు. పాఠశాలలో చక్కటి వాతావరణం, విద్యను బోధించడానికి చక్కటి ఉపాధ్యాయులు, ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తుంది అన్నారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందని వాటికి దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి జీవితంలో స్థిరపడే విధంగా మేధాశక్తిని పెంచుకోవాలన్నారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ద్వారా సుమారు 20 మంది విద్యార్థులకు డ్రెస్సులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కార్యదర్శి సతీష్, నరేష్, ఉపాధ్యాయులు, పీఈటీ గోవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా బండారు రాజు నియామకం

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**



దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా బండారు రాజును నియమించారు. ఈ మేరకు శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన దళిత జర్నలిస్టు ఫారం రాష్ట్ర మహాసభల సందర్భంగా దళిత జర్నలిస్టు పోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడరు మునగారి కృష్ణ, చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు బండారు రాజు మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తనవంతుగా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయనను జర్నలిస్టు ఫోరం సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శివకుమార్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుట్ట రాజు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మన్నె గణేష్, గౌరవ అధ్యక్షులు బాబు, శ్రీకాంత్, మహారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మండల అధ్యక్షుడు కొమ్ము రవి



చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మురి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, శనివారం చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు తో కలిసి గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు వెలగల లావణ్య రఘువీర్, కరెడ్ల కౌసల్య మాధవరెడ్డి, నాయకులు తాడికొండ రాములు, బొయిని రాజు, జంబుల వెంకట్ రెడ్డి, కోయినేని నరసయ్య, మరియు రణం శ్రీకాంత్, శనిగరం నరేందర్, మెంటే ఉపేందర్, టీ.వీ. నారాయణ, టి. బాల చారి, పాల్గొన్నారు.

## టాక్స్ వసూలు ఈ నెల చివర కల్లా చేయాలి

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

టాక్స్ వసూలు ఈ నెల చివర కల్లా చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శనివారం సాయంత్రం ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీ, కలెక్టర్, సమావేశమందిరం నుండి వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టాక్స్ వసూలు ఈనెల 20వ తేదీ లోపల 90 శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్ ఆర్ ఎస్- 2020 కి సంబంధించిన లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల ఫీజు చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని పొందాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు. ఎంపీవోలు షెడ్యూల్ ప్రకారం ఇన్స్పెక్షన్ చేయాలని ప్రజలకు కలెక్టర్ కోరారు ఈ విభక్తి వీడియో కాన్ఫరెన్స్లో డిపిఓ యాదయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వాయిల సింగారం గ్రామపంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత లోపం

**పాత బిల్డింగు ఇనుప సువ్వలను కొత్త బిల్డింగ్ పిల్లర్లకు వాడారని ఆరోపణ**

**నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్**

**అధికారుల పర్యవేక్షణ కరువైంది.**

**గ్రామస్థుడు పగిడి రామారావు .**

**అక్షిత న్యూస్ అనంతగిరి**







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధిలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాల రాజీ పడకుండా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలని ఆదేశాలు జారీ చేశారు కానీ కొంతమంది కాంట్రాక్టర్లు అవి ఏమీ పట్టనట్లుగా భవన నిర్మాణం చేపట్టిన దగ్గర నుండి ప్రస్తుతం వరకు ఇసుక సిమెంటు కంకర వాడకంలో బాధ్యత రాహిత్యం లోపించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గ్రామపంచాయతీ భవనాన్ని కూల్చగా వచ్చిన పిల్లర్ రాడ్ లను నూతనంగా నిర్మిస్తున్న భవనానికి వాడినట్లు విమర్శలు చేస్తున్నారు ఇసుక బదులు రాతి పొడి క్వాలిటీ లేని సిమెంట్ వాడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి క్యూరింగ్ లేకుండా భవన నిర్మాణం చేస్తున్నారని దీని ద్వారా భవనం నాణ్యత కోల్పోయే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. భవన నిర్మాణానికి గ్రామపంచాయతీ సిబ్బందిని పనులు చేపిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువై గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కాంట్రాక్టర్ల కాసుల కోసం నాణ్యత పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీ భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించి గ్రామ భావితరాలకు ఉపయోగకరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



# ఎపవన్ కళ్యాణ్‌కి దిమ్మ తిరిగే కౌంటర్ ఇచ్చిన ప్రకాశ్ రాజ్..



జనసేనాని పవన్ కళ్యాణ్ చిత్రాడలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పలు విషయాల గురించి మాట్లాడారు. ఈ క్రమంలోనే తమిళనాట హిందీని తమపై రుద్దుతున్నారని హడావిడి చేస్తున్న కొందరి గురించి కామెంట్స్ చేశారు. అంటే పరోక్షంగా తమిళనాడు అంశాన్ని ప్రస్తావించారు. అన్ని దేశ భాషలే కదా. తమిళనాడులో హిందీ వద్దని అనడం ఎంత వరకు కరెక్ట్. మరి తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి.. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? మనం భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి.. బహుభాషలే దేశానికి మంచిది అంటూ పవన్ కళ్యాణ్ కామెంట్ చేశారు.

# మీరు వర్జినా అంటూ ప్రభాస్ హీరోయిన్‌ని అలా అడిగేశాడేంటి..

ఈ రోజుల్లో సెలబ్రిటీలు అభిమానులతో అప్పుడప్పుడు సోషల్ మీడియా వేదికగా చిట్ చాట్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సమయంలో కొందరు నెటిజన్స్ వేసే తింగరి ప్రశ్నలకి కూడా చాలా ఓపికగా సమాధానం ఇస్తుంటారు. తాజాగా మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్‌కి ఓ నెటిజన్ వెరైటీ ప్రశ్న వేసాడు. దానికి ఈ తమిళ బ్యూటీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. మాళవిక మోహనన్ ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్ గా వెలుగొందుతోంది . తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెంచుకోగా, ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ కనిపించి మెప్పించింది.







# శ్రీలీల ఔదార్యం

మనిషే కాదు.. శ్రీలీల మనసు కూడా బంగారమే. రెండేళ్ల క్రితం దివ్యాంగులైన ఇద్దరు పిల్లల్ని అనాథాశ్రమం నుంచి దత్తత తీసుకున్నదట శ్రీలీల. వారి భవిష్యత్తుకు అండగా నిలవడమే కాక, వారి ప్రతి విషయాన్నీ దగ్గరుండి మరీ చూసుకుంటున్నదట. గురు, శోభిత ఆ పిల్లల పేర్లు. స్టార్‌డమ్ కారణంగా శ్రీలీల వ్యక్తిగత విషయాలను తెలుసుకోడానికి అభిమానులు ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో ఈ విషయం వెలుగు చూసింది. నితిన్‌కి జోడీగా ఆమె నటించిన 'రాబిన్‌హుడ్' సినిమా ఈ నెల 28న విడుదల కానుంది. అలాగే.. హీరో కార్తీక్ ఆర్యన్‌తో ఓ బాలీవుడ్ సినిమాలో నటించనున్నది శ్రీలీల. అనురాగ్ బసు దర్శకత్వంలో భూషణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ చిత్రం.. 'ఆషికీ 3' అని బాలీవుడ్‌లో కథనాలు వెలువడుతున్నాయి. అయితే.. దీనిపై అధికారిక ప్రకటన అయితే రాలేదు.

# యుద్ధరంగంలో అర్జున

కల్యాణ్‌రామ్ నటిస్తున్న తాజా చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. విజయశాంతి కీలక పాత్రను పోషిస్తున్నారు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ నెల 17న టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో కల్యాణ్‌రామ్ ఒక పడవపై కూర్చొని, సముద్రం వైపు తదేకంగా చూస్తూ రక్తంతో తడిసిన షర్ట్‌తో యుద్ధానికి సిద్ధమన్నట్లు కనిపిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పవర్‌ఫుల్‌గా ఉంది. యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, కల్యాణ్‌రామ్, విజయశాంతి మధ్య నడిచే ఎమోషనల్ డ్రామా కథలో కీలకంగా ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. సోహైల్‌ఖాన్, సాయిమంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, రచన-దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి.



# వ్యాసరచన తెచ్చిన మార్పు

నటిగా దేశవ్యాప్తంగా చక్కటి గుర్తింపు తెచ్చుకున్న శోభితా ధూళిపాళ్ల.. ఇప్పుడు గృహిణిగా కూడా పదుగురి ప్రశంసలందుకుంటున్నారు. పెళ్లయ్యాక ఆమె కట్టుబొట్టు.. నడవడికపై అందరూ పాజిటీవ్‌గా స్పందిస్తున్నారు. అక్కినేని కోడలంటే ఇలా ఉండాలంటూ అభిమానులు కితాబులిచ్చేస్తున్నారు. ఇదిలావుంటే.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన స్కూల్‌డేస్ గురించి ఆసక్తికరమైన విశేషాలను వెల్లడించారు శోభిత. స్కూల్‌డేస్‌లో శోభిత ఓ అబ్బాయిని ఇష్టపడ్డారట. కానీ ఆ అబ్బాయి మాత్రం తనవైపు అస్సలు చూసేవాడు కాదట. అతని ప్రవర్తన తననెంతో బాధించేదనీ, ఎలాగైనా అతని చూపు తనపైపు తిప్పుకోవాలని స్కూల్‌లో వ్యాసరచన లాంటి పోటీలపై దృష్టి పెట్టాననీ, అది నేర్చుకునే క్రమంలో తన మెచ్యూరిటీ లెవల్స్ పెరిగాయని, తానే ఆ అబ్బాయిని చూడటం మానేశానని శోభిత వెల్లడించారు. కాలేజ్ రోజుల్లో కూడా తనకు చాలా ప్రపోజల్స్ వచ్చాయట. తాను కూడా కొన్ని ప్రేమలేఖలు రాశారట. ఇలా తన మనసును పరిపూర్ణంగా ఆవిష్కరించారు శోభితా ధూళిపాళ్ల.



# ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి..

## పురపాలక అభివృద్ధికి తోడ్పడాలి. కమిషనర్.వెంకటేశ్వర్ నాయక్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**





దుండిగల్ పురపాలక పరిధిలో ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్. ఆస్తి పన్ను వసూల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డు ల యందు ఆస్తి పన్ను వసూలు పరిశీలించి ముఖ్యంగా మొండి బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి ఆస్తి పన్ను చెల్లించాలని తెలిపారు. ఎవరైనా పెండింగ్ బకాయలు ఉండి ఆస్తి పన్ను చెల్లించకపోయినచో వారి పైన మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడునని సూచించినారు, గృహ యాజమాన్యదారులందరూ ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని.అదేవిధంగా షాపులు హొటల్లు రెస్టారెంట్లు చికెన్ మటన్ దుకాణాలు, ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ బి లక్ష్మయ్య వార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రయాణికులకు ప్రమాదంగా రోడ్డు మూల మలుపు

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**



శనివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణంలో గల రేవనపల్లిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపును సందర్శించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచంపల్లి మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి రేవనపల్లి వద్ద మూలమలుపు ఉండి ఇరువైపులా చాలా ప్రమాదకరమైనటువంటి గుంతలు ఉండటం వల్ల ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణికులు గాయాలపాలైనారని ఆవేదన వ్యక్తం చేశారు, కనీసం సంబంధిత అధికారులు ఎప్పుడు కూడా రోడ్డును పరిశీలించి మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు లేవని అక్కడనుండి వెళ్లాలంటే దగ్గరకు ఏ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియకుండా ఒకవైపు మూలమలుపు వద్ద చెట్లు మరోవైపు గుంతలు ఉండి మరో ఇరువైపులా మూసి కాలువ బండి చేజారితే కాల్వలో ఉంటారు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు, వెంటనే స్పందించి గుంతల రోడ్లను మరమ్మతులు చేపట్టి ముల మలుపు వద్ద ఉన్న చెట్లను తొలగించి రోడ్డు వెడల్పును చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, అశోకు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పొన్నమొని కృష్ణ, అనసూయ, అలి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రుల పాత్ర ముఖ్యం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**





పిల్లలు చదువుల్లో ఉన్నత స్థాయి రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, ఆకునూరు ఎంపీపీఎస్ హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య సూచించారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా లేదా? పిల్లలు బాగా చదువుతున్నారా ? అనే విషయాలు తెలుసుకోవాలంటే పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాలకు హాజరై, పిల్లలు ఎలా చదువుతున్నారు అనే విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యంగా పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూసుకోవాలని అన్నారు. అనంతరం ఇటీవల టీఎల్ఎం మేళాలో ఆకునూరు పాఠశాలకు గణితంలో మొదటి బహుమతి రావడంతో హెచ్ఎం, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అందే అశోక్, ఉపాధ్యాయులు సమ్మయ్య, రాజయ్య, ప్రేమ్ కుమార్, రాధాబాయి, సరోజినీ దేవి, భవాని, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతునికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రానికి చెందిన అయిత వెంకన్న నిన్న సాయంత్రం అనారోగ్యం తో మరణించగా ఈ రోజు మండల కాంగ్రెస్ నాయకులు వారీ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల పార్టీ నాయకులు గారే బిక్షపతి మల్యాల నరసింహమూర్తి ఎండి గౌస్ అయిత కమలాకర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

## ఎమ్మార్పీఎస్ చేర్యాల డివిజన్ ఇంచార్జీ

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఉద్యోగాలను, ఎస్సీ వర్గీకరణ అమలు జరుగు వరకు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం చేర్యాల మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షలు 3వ రోజు ఎంఈఎఫ్ కోశాధికారి చదరపల్లి నరేశ్ దండలు వేసి ప్రారంభిచడం జరిగింది. ఈ సందర్భంగా సనవాల ప్రసాద్ ఎమ్మార్పీఎస్ చేర్యాల డివిజన్ ఇంచార్జీ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను చేసుకునే అధికారం రాష్ట్రాలకు అధికారం బదాలాయిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, దానిని స్వాగతిస్తూ దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని నిండు అసెంబ్లీ సాక్షిగా హామి ఇచ్చిన రేవంత్ రెడ్డి అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జరుగుతున్న ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణనకు చట్టబద్ధత కల్పించి అనంతరం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేసారు.అప్పటివరకు దీక్షలు కొనసాగుతాయని, రాబోవు కాలంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు కందుకూరి సిద్ది లింగం దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో భూమిగారి మధుకర్ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు, గడిపే బాల్ నర్సయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, బండ ఐలయ్య ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, ఎర్రోళ్ల శ్రీనివాస్ మండల నాయకులు, మరియు నాయకులు మల్లిగారి నర్సింహులు, ఎర్రమైసగల్ల రమేష్, ముస్త్యాల కుమార్, గుడ్ల నర్సింహులు, కుర్రోళ్ళ యాదగిరి, వట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

## చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,**

రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిపై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం

షాద్‌నగర్ శాసనసభ్యులు కె. శంకరయ్య (వీర్లపల్లి శంకర్) జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా శంకర్ సిఎం రేవంత్‌ను కలిసారు. ఈ సందర్భంగా వీరు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

# వీక్లీ పరేడ్ వల్ల పోలీసు సిబ్బందికి మంచి ఆరోగ్యం

## కె నరసింహ ఎస్పి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్ జిల్లా ఎస్పీ నరసింహ, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీస్ ప్రతిభను పెంచేలా పని చేయాలని పోలిస్ శాఖకి మంచిపేరుతీసుకురావాలన్నారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. సమయం దొరికినప్పుడు కుటుంబాలకు సమయాన్ని కేటాయించి సంతోషంగా గడపాలని సూచించారు. ఎస్పీ, వెంట ఎ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఎ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో షేక్ ఇమామ్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ షేక్ ఇమామ్ కరాటే వేణు కుమారుడు అభిషేక్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జన్మదినం జరుపుకుంటున్న వారిద్దరికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఖమ్మం నగరంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని ఇమామ్ అభిషేక్ కు జన్మదిన వేడుకలను తెలిపారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

## అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

:తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్ధం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసుకోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన



తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం, 16 మార్చి 2025 పేజీలు : 8



## ఆర్అండ్ఆర్ బాధితులను త్వరలో ఉద్యోగాల్లో భర్తీ



వార్త 8లో

## ఈవిఎం గోదాంలకు

# నిరంతర భద్రత

### కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు . ప్రతినెల ఈవీఎం గోదాం తనిఖీలో భాగంగా శనివారం ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. వారి సమక్షంలోనే ఈవీఎం గోదాం సీల్ తెరిపించి లోపల భద్రపరిచిన ఈవీఎంలను తనిఖీ చేశారు. ఎప్పటిలాగే భద్రత నిరంతరం ఉండాలని అధికారులను ఆదేశించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఆస్తిపన్ను వడ్డీలో 90 శాతం వడ్డీ రాయితీ ఇవ్వాలి

వార్త 8లో



## విశ్వావసు సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

వార్త 8లో



## బీసీ జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

వార్త 2లో

## ఆస్తి పన్ను

# చెల్లించకపోతే చర్యలు

### సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ మార్చి 14 అక్షిత ప్రతినిధి :**

ఆస్తిపన్ను చెల్లించని వారిపై విద్యుత్, నీటి సర ఫరా నిలిపి వేయడం చట్టపర చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. మొండి బకాయి దారుల ఆస్తులు కూడ జప్తు చేస్తామని ఆయన అన్నారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో సుమారు 100 మంది ఆస్తి పన్ను మొండి బకాయి దారులు రెడ్ జోన్ లో ఉన్నారని వారు తక్షణమే. చెల్లించకుంటే కఠిన చర్యలు జప్తులు, నల్లా కనెక్షన్ కట్, విద్యుత్ సరఫరా కట్ తప్పదని ఆయన అన్నారు. ఎవరికీ ఎలాంటి మినహాయింపులు, సిఫార్సులు అంగీకరించకుండా పన్నుల వసూలు ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని కమీషనర్ ను ఆదేశించారు. ఎలాంటి కాలయాపన చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.






## అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకు రావాలి

వార్త 8లో

# బీసీ జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు పెంచాలి

## బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోని బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని, బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతుందని మొదటి బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో 9200 కోట్లు మాత్రమే కేటాయించిందని 60 శాతం ఉన్న బీసీలకు మూడు శాతం నిధులు కేటాయించిందని ఇందులో కూడా రెండు శాతమే నిధులు ఖర్చు చేసింది ఆయన తెలిపారు. గత బడ్జెట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణాంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారని ప్రస్తుతం బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56% ఉన్నారని అధికారికంగా తేల్చిన సందర్భంగా బీసీల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కులగణన అనంతరం ఈమధ్య నియమించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో ఏవిధంగానైతే జనాభా ప్రకారం సామాజిక న్యాయం పాటించి బీసీ ఎస్సీ ఎస్టీలకు అవకాశం కల్పించారో బడ్జెట్లో కూడా జనాభా దామషా ప్రకారం నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే కూడా ఇదే విషయం అనేక సభలలో పదేపదే చెప్తున్నందున వారి మాటను గౌరవించి బీసీల



20000 కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు స్పష్టంగా ప్రకటించిందని, ఈ నెల 19వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కట్టెకోలు దీపెందర్ కోరారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, జక్కలి సాయిరాం, కంబాలపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ వినియోగదారుల హక్కుల 2025 దినోత్సవాన్ని స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన అనే అంశంపై వినియోగదారులను చైతన్య పరచుటకు ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసిందన్నారు. ఇండస్ట్రియలైజేషన్ గ్లోబలైజేషన్ వల్ల వచ్చిన సమస్యలను అధిగమించినట్లయితే సుస్థిరమైన జీవితం సాగించ వచ్చని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు కలిగించడంతోపాటు ప్రజల ఆరోగ్యానికి హానికరమని, ప్లాస్టిక్ వాడటం వల్ల క్యాన్సర్ వంటి భయంకరమైన



వ్యాధులు సంభవించి మరణించారని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఆరోగ్యపరమైన జీవితం సాగించడానికి ప్రతిరోజు చేయాల్సిన వ్యాయామం ప్రాముఖ్యతను కూడా వివరించాలన్నారు. స్థిరమైన జీవన శైలికి మారడం అంటే పర్యావరణం సమాజం, ఆర్థిక వ్యవస్థల పట్ల బాధ్యతతో వ్యవహరించి భవిష్య తరాల కోసం ఒక మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడమే అని అన్నారు. స్థిరమైన జీవన శైలికి మారడానికి పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను వాడాలని, స్థానిక మరియు తాజా ఆహారాన్ని వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా జాతీయ కమిషన్ సభ్యులు నరసింహారావు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎం వి ఐ శోభన్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ కు కాలం దగ్గర పడింది

## మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

**శాలిగౌరారం మార్చి 15 అక్షిత న్యూస్ :**

అబద్దపు ఆరు గ్యారెంటీల తో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నకు కాలం దగ్గర పడిందని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం అయన మాదారం, ఇటుకులపహాడ్, వల్లాల గ్రామాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వల్లాల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగలి మారయ్య, నాయకులు జంగలి సత్తయ్య తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కిషోర్ కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశం లో కిషోర్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో అరాచకాలు, అవినీతి ఎక్కువైందని ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారని, మళ్ళీ కెసిఆర్ పాలన వస్తే బావుంటుందని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే కొద్ది రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డిని గద్దెదింపడానికి సిద్ధంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి పాలన చేయడం లో పూర్తిగా విఫలం అయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కట్టా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మామిడి సర్వయ్య, శేఖర్ బాబు, జేరిపోతుల చంద్రమౌళి, అక్కినేపల్లి శ్రీరాములు, శేషరాజుపల్లి వెంకన్న, చివుట సైదులు, భూపతి ఉపేందర్ గౌడ్, సకినాల నర్సయ్య, రాచకొండ గణేష్, వల్లాల గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్లపల్లి రవీందర్, నాయకులు రాగి దావీద్, మాదగోని కృష్ణ పాల్గొన్నారు.



# విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-విద్యార్థులు ఆంగ్లంపై మొహమాటం వీడాలి**

**-తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలి**

**-వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం/అక్షిత బ్యూరో :

విద్యార్థులు మొహమాటం వీడి, ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పెద్దమునగాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇక్కడ పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ ప్రారంభించడం 3 నెలల కాలంలో విద్యార్థులలో మంచి మార్పును ఉపాధ్యాయులు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లం మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రూపొందించామని అన్నారు. చిన్నతనంలో పాఠశాలలో గ్రామర్ తో సహా ఆంగ్లం నేర్పేవారని, ప్రస్తుతం పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంగ్లంపై ఉండే భయం పిల్లల్లో తొలగించేలా చర్యలు చేపట్టామని అన్నారు. మన దగ్గర ఉన్న క్షమత ఇతరులకు కమ్యునికేట్ చేసేందుకు సాధనంగా ఆంగ్లం ఉపయోగపడుతుందని అన్నారు. ఆంగ్లం మాట్లాడటంలో 3 నెలల కాలంలో విద్యార్థులలో మంచి మార్పు కనిపించిందని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలంతా మన పిల్లలు అనే దృక్పథంతో జిల్లా విద్యా శాఖ ఉపాధ్యాయులు జిల్లా యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. పిల్లలకు మంచి విద్య అందించడమే ప్రభుత్వం యొక్క అత్యంత ప్రధాన కర్తవ్యమని అన్నారు. తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదివే అవకాశం లభించలేదని పిల్లలు పెద్ద స్థాయిలో ఉండాలని ఆశించి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలు బాగా చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. పోలీస్ టీచర్ డాక్టర్ శాస్త్రవేత్త కలెక్టర్ వంటి గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. ఒక బుక్ లో మన లక్ష్యాన్ని రాసుకోవాలని ప్రతి రోజూ ఆ లక్ష్యాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. మన లక్ష్యం దిశగా రోజు వారి కృషి చేస్తేనే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఒక రోజులోనే ఏది సాధ్యం కాదని రెగ్యులర్ గా చదివితే ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని భయం మొహమాటం లేకుండా ఇతరులతో ఫ్రెండ్స్ తోటి మాట్లాడటం ప్రారంభించాలని తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల కథ పుస్తకాలు చదవాలని కలెక్టర్ అన్నారు. పాఠశాల సిలబస్ లో స్పోకెన్ ఇంగ్లీష్ లేకపోయినా ఉపాధ్యాయులు మన కోసం ప్రత్యేకంగా కృషి చేస్తూ నేర్పిస్తున్నారని అదే విధంగా మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మరో 10 మందికి మనం సహాయం చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయని ప్రభుత్వ విద్యా సంస్థలు మా పిల్లలు బాగుండాలి అనే సంకల్పంతో నడుస్తున్నాయని తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో సమస్యలు ఇంకనూ చేపట్టాల్సినసౌకర్యాల గురించి అడిగారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు ఖచ్చితంగా హాజరుకావాలని పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ మండల విద్యాధికారి అబ్రహం అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య ఇంచార్జ్ తహసీల్దార్ జి రాము టీచర్లు ఎన్జిఓ ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# దేవుని పేరుతో భక్త జనులకు నెత్తిన శటగోపం ఫిర్యాదు చేయటంతో మోసగాళ్ళఅరెస్టు..

కాప్రా అక్షిత ప్రతినిధి..

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో ని శివ సాయి నగర్ (కాప్రా డివిజన్) లో స్థానికం గా నివాసం ఉంటున్న ఎస్ సి రాకేష్ మరియు అతని కుటుంబ సభ్యుల పై మేడ్చల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ వారు ఐపీసీ సెక్షన్ 406 ,420 ,471, ఆర్ /



డబ్ల్యూ- 120 - బి ప్రకారం ఎఫ్ ఐ ఆర్ ఎన్ నమోదు చేసియున్నారు . కేసు వివరములను పరిశీలించగా కాప్రా డివిజన్ పరిధి లో ని శివ సాయి నగర్ కాలనీ అధ్యక్షులు యు. శ్రీనివాస్ ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానికంగా నివాసం ఉంటున్న ఎస్ సి రాకేష్ మరియు అతని కుటుంబ సభ్యులు ప్లాట్ నెంబర్ .128 లో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధము గా ఒక దేవాలయం ను నిర్మించి ఆ దేవాలయం పేరు మీద ఇంటి నెంబర్ ను పొంది ఆ ఇంటి చిరునామా తో శ్రీ ముత్యాలమ్మ మల్లికార్జున స్వామి ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఎస్.సి రాకేష్ కు సంబందించిన కుటుంబ సభ్యులు మాత్రమే ట్రస్ట్ సభ్యులు గా



ఉంటూ అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న మనోజ్ ఎంక్లేవ్ అధ్యక్షులు శివరాజ్ సహాయం తో ప్రజల వద్ద నుండి అన్యాక్రాంతము గా నిధులను వసూలు చేసి వాటిని దుర్వినియోగం చేసారు అనే అభియోగం తో జవహర్ నగర్ పోలీస్ లు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. వీరి పై ఛార్జ్ షీట్ నమోదు చేసి సోమవారం నాడు కోర్ట్ కు హాజరు పర్చనున్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

## - మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి, రాంసాగర్, వడ్డేపల్లి, అనాజిపూర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎక్స్ట్రా ఫౌండేషన్ సాగరంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టపదంగా చేపట్టిన ఎక్సెల్ ప్రాథమిక పాఠశాలలోని మూడవ నాలుగవ ఐదవ తరగతుల్లోని వెనుకబడిన విద్యార్థుల కోసం ఆధారిత సాఫ్ట్వేర్ సహకారంతో విద్యార్థుల స్వయం అభ్యాసనతో వారికి సీక్రెట్ నుండి బి గ్రేడ్ ఏ గ్రేడ్ వారిగా అభ్యాసంలో ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ, గోవర్ధన్, నిర్మల కుమారి, నర్సింలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటో సీజు



**మిర్యాలగూడ, మార్చి 15 అక్షిత ప్రతినిధి**

:మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ఆటో నెంబర్ ఎపి 27 టివై 2316 అను నెంబర్ గల ఆటోలో అక్రమంగా సుమారు 3 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిసస్తుండగా ఆటోని పట్టుకుని ఆటో డ్రైవర్ ను విచారించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిడుగురాళ్లకు చెందిన వాడినని తెలిపి తాను వాటర్ ట్యాంక్ తండా చుట్టుపక్కల వివిధ గ్రామాలలో తెల్ల రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు గాను తన ఆటోలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారని ఒప్పుకున్నాడు. అనంతరం పిడిఎస్ బియ్యం ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో- సురేందర్ రెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో శనివారం రోజున శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య సమేత తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా పూజా కార్యక్రమంలో చింతలపాలెం తహసీల్దార్ టి.సురేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలియజేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఎద్దుల పందేలు ప్రారంభోత్సవం లో పాల్గొన్నప్పుడు ఎమ్మార్వో తో పాటు అక్కడికి వచ్చినటువంటి కాంగ్రెస్ నాయకులకు కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి , చింతలపాలెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల. శ్రీనివాసరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆత్రేయ ,పీసీసి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బోధా. లక్ష్మీ చక్రారెడ్డి, మాజీ సింగిల్ ఇండో చైర్మన్ జెట్టి నాగిరెడ్డి, పట్టేటి హనుమంతరావు, వీరం రెడ్డి.కోటిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి,పుల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కలగొట్ల. కోటిరెడ్డిబీ మాజీ సింగల్ విండో చైర్మన్ మధిర. చిన్న రంగారెడ్డి, లిఫ్ట్ చైర్మన్ మల్లెల వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ డిడి రామయ్య,కలగొట్ల. వెంకటరెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎర్రెడ్ల . అంకిరెడ్డి, పందెర్ల శ్రీనివాసరెడ్డి (చిన్ని) తదితరులు పాల్గొనడం జరిగింది.



# నూతన సిఐ శివశంకర్ నాయక్ కు అభినందనలు తెలిపిన బి ఆర్ఎస్ నాయకులు ఎస్కే నహీం



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన శివ శంకర్ నాయక్ ని బి ఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో సిఐ కార్యాలయంలో శాలువా బొకేతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సంపెట ఉపేందర్ గౌడ్ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, 34వ వార్డ్ అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య గౌడ్, జానీ ఆర్ట్స్ గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మాన్యవర్ కాన్సిరాం జయంతి వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బహుజన రాజ్యాధికార అని పితామహుడు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మన్యవర్ కాన్షిరాం 91 జయంతి వేడుకలు వరంగల్ కాశిబుగ్గ జంక్షన్ లో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ బొల్లంపల్లి సారయ్య జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్ ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్. బస్కే నాగరాజు, వనం మహేందర్ జన్ను అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి సీపీ

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను తొలి సరిగా సందర్శించారు. ఈ రోజు మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, సిబ్బంది గృహ సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి అక్కడ ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి. పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ వేణు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేపు సియం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా శివుని పల్లె గ్రామ శివారు ప్రాంతంలో జిరిగే బహిరంగ సభకు ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో సమీక్షా చేశారు. ఈ సమీక్ష లో ప్రధానంగా, సభాస్థలి, హెలిపాడ్ ల వద్ద పోలీస్ బందోబస్త్, అలాగే వాహన పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధికరణతో సభ తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు





## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

## మంచాల మండల వ్యాప్తంగా 755 కొత్త రేషన్ కార్డులు మంజూరు

## ఆరుట్లలో ఇంటింటికి తిరిగి అందజేసిన నాయకులు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆయన ఆరుట్ల గ్రామానికి చెందిన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచాల మండలంలో 755 మందికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని త్వరలోనే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వస్తాయని అన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉంది ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వలేదని ఏ ఒక్క కుటుంబానికి ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,మార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్, నాయకులు గుడిమల్ల, చంద్రయ్య, మార సురేష్,అంతటి రాజు గౌడ్, వస్పరి కుమార్,భాస్కర్, రైనా పాండాల శ్రీనివాస్, ఎండి అశ్రఫ్,తదితరులు పాల్గొన్నారు.

# జనగామ కి సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా గా నామకరణం చేయాలని గోడ పోస్టర్ఆవిష్కరణ

**జనగామ అక్షిత ప్రతినిధి..**

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టాలని గౌడ సంఘాల ఐక్య వేదిక ఆద్వర్యంలో 21వ తేదీన తలపెట్టిన ఒక రోజు దీక్షా కార్యక్రమమును విజయవంతం చేసేందుకు గాను నేడు జనగామ జిల్లా కేంద్రంలో గాయత్రి గార్డెన్స్ యందు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమమును సీనియర్ పాత్రికేయులు కన్నా పరుషరాములు గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించటం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం వంగ సదానందం గౌడ్, అంబాల ఆంజనేయులు గౌడ్, బాల్నె వెంకట మల్లయ్య గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, మార్క ఉపేందర్ గౌడ్, అంబాల రఘునాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, బైరగోని యాదగిరి గౌడ్, బూడిద నర్సయ్య గౌడ్, గూడేటి రామచందర్ గౌడ్, తండా రమేష్ గౌడ్, అంబాల సంపత్ గౌడ్, బైరి బాలరాజు గౌడ్, బాల్నే వెంకటేష్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, దూడల రాజాసంపత్ గౌడ్, బైరగోని రఘు గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, పగిడిపల్లి రాజు గౌడ్, అంబాల వెంకటేష్ గౌడ్ మరియు పాత్రికేయులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటా

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.**

దుబ్బాక అక్షిత ప్రతినిధి:
ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంకణాల సత్యనారాయణ అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి సత్యనారాయణ పరమశించి అతన్ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించారు. కార్యకర్తల కష్టసుఖాలను పాలుపంచుకొని వారి సమస్యలను తీర్చే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా కార్యకర్త ఆపదలో ఉంటే ఆదుకుంటామని ఆయన భరోసా కల్పించారు. ఏ పార్టీలో లేని విధంగా బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కార్యకర్తలకు భీమ వసతి కల్పించిన ఘనత కేవలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందన్నారు.



ఆసుపత్రులలో చికిత్సలు చేసుకున్న తర్వాత వెంటనే బిల్లులు ఇప్పించే విధంగా సీఎంఆర్ పథకం ఎంతో మేలు చేస్తుందని ఈ అవకాశాన్ని కార్యకర్తలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాయపోల్. దౌల్తాబాద్ ఉమ్మడి మండల బిఆర్ఎస్ కార్యకర్త కర్నాల సత్యనారాయణ అనారోగ్యానికి గురితోవడం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. ఆయన వెంటనే ఆరోగ్యంగా కోలుకొని తిరిగి రాజకీయాల్లోకి రావాలని భరోసా లభించారు.

# విద్యార్థుల లక్ష్యాలు గొప్పవి వారిలోని ప్రతిభ ప్రదర్శన...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లి దండ్రులు సమావేశం సందర్భంగా పిల్లల కనీస సామర్థ్యాల సాధన దిశగా ఈ విద్యాసంవత్సరం లో నేర్చుకున్న అంశాలు బోధానాభ్యాసన సామాగ్రి ద్వారా ప్రదర్శన ను ఎఫ్ ఎల్ ఎన్ డే గా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వెంకటయ్య ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పిల్లలు నీటివనరులు, మానవ శరీరం వ్యవస్థ లు, చెట్టు ఉపయోగాలు, పప్పు ధాన్యాలు, సౌర కుటుంబం, ప్రథమ చికిత్స పెట్టె, ముందు వెనుక సంఖ్యలు, కూడిక, తీసివేత, భిన్నాలు, సమయం, ఆరోహణ, అవరోహణ, భాగాహారం, పరమ పద గణిత సోపానం, నిజ జీవిత గణితం ఓకే అక్షరం తో పలు అక్షరాలు, భాషాభాగాలు, తెలుగు సంవత్సరాలు, ఒత్తులు, గుణింత పదాల తయారీ ఛత్రం, ఒక అక్షరం తొలగిస్తే ఏర్పడే ఆంగ్ల పదాలు పిల్లలు ప్రదర్శించగా పలుప్రశ్నలు ద్వారా మండల విధ్యాధికారి భావనల అవగాహన ను రాబట్టి ఆనందం వ్యక్తం చేశారు. పిల్లలను,ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు తమ చిన్నతనంలో ఎదుర్కొన్న కష్టాలను చూసి, కుటుంబంలో జరిగిన, ఎదురైన అనుభవాల ద్వారా తమ జీవిత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా కృషి చేయడం అభినందించ దగ్గ విషయమనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు ఉపాధ్యాయులు, సుధా రాణి,జీ. బాలమణి, రాజ గోపాల్ రెడ్డి, మాధవి, ప్రేమ్ కుమార్, సారిక తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్-వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై అప్రాధేయ వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే. ఎన్. రాములు, సురేష్, సాయి నందన్ ముధిరాజ్, బియ్యా మలేష్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముధిరాజ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి హత్యాత్మక భాష మాట్లాడుతున్నారనీ, అతని భాషను మార్చుకోవాలనీ, మరణశయ్య గురించి మాట్లాడే రేవంత్ రెడ్డిపై పోలీసులు చర్య తీసుకోవాలనీ కోరారు. రేవంత్ రెడ్డి మాత్రమే నోరు తెరిచినప్పుడు అశ్లీల భాష మాట్లాడే ముఖ్యమంత్రి. ఇలాంటి భాషను పిల్లలు కూడా నేర్చుకుంటున్నారనీ పిర్యాదులో పేర్కొన్నారు.



# ప్రతి ఇంట్లో పుస్తకాల గది ఉంచుకోండి



-గురుత్వాకర్షణను ధిక్కరించి కాంతివేగంతో సాగేదే స్వేరోయిజం

-స్వేరోలంతా భయాన్ని నిర్మూలించాలి

-డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ ఫౌండర్ ప్రెసిడెంట్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

మాన్యశ్రీ కాన్షీరాం జయంతి నుండి అంబేడ్కర్ జయంతి వరకు జరిగే స్వేరోల పవిత్ర మాసంలో స్వేరోలు పాటించే భీమ్ దీక్షలో భాగంగా అందరి ఇంట్లో పూజ గదితో పాటు పుస్తకాల గది ఏర్పాటుచేసుకోవాలన్జ్ఞానం సాయంతో గురుత్వాకర్షణకు వ్యతిరేకంగా కాంతి వేగంతో ముందుకు సాగాలని స్వేరోస్ ఫౌండర్ చౌర్మెన్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు .నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన భీమ్ దీక్ష ప్రారంభించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భీమ్ దీక్ష కేవలం నెల రోజులు మాత్రమే కాకుండా జీవితాంతం కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమాజంలో పేద వర్గాలపై ఉన్న అణిచివేతను జ్ఞానంతోనే కాంతివేగంతో గాలివేగంతో పోటీ పడి ఎదురించాలన్నారు. స్వేరోలంతా ఏ పని చేసిన ఆ రంగంలో అందరికంటే గొప్పగా రాణించేలాకష్టపడి చేయాలని తెలిపారు.భీమ్ ధీక్షలో భాగంగా కుటుంబం అంతా కలిసి వారానికి కనీసం మూడు రోజులైన పుస్తకపఠనం చేయాలన్నారు. ఈ నెల రోజులు ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలకు దగ్గరగా ఉండాలన్నారు.ప్రపంచంలో గొప్ప



వ్యక్తుల జీవిత చరిత్రలు గెలీలియో మేడం క్యూరీ ఎలాన్ మస్క్ జుకర్ బర్గ్ స్టీవ్ జాబ్స్ వంటి విజేతల గురించి చదవి వారి గురించి పిల్లలకు బోధించాలని సూచించారు. గొప్పగొప్ప ప్రదేశాలను సందర్శించి సంపద ఉన్నచోటికి మన పిల్లలను తీసుకెళ్లడం వల్ల పిల్లలు భవిష్యత్ లో ఉన్నతమైన వ్యక్తులుగా బిజినెస్ మెన్ గా తయారయ్యే అవకాశం ఉందన్నారు.భీమ్ దీక్షలో భాగంగా అప్పులు చేసి పెళ్లిళ్లు చేయడం కాకుండా డౌరీ వాపస్ కార్యక్రమం చేపట్టాలన్నారు. మద్యపానం ధూమపానం దగ్గరికీ రానివ్వకుండా గంజాయి వంటి డ్రగ్స్ కి దూరంగా ఉండాలన్నారు. పిల్లలను క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ద్వారా విద్యార్థులు ఆత్మహత్యలకు దూరంగా ఉంటారన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని మహనీయులు చెప్పిన అధికారం ఆత్మగౌరవంతో బతకాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం ముఖ్యమన్నారు.భీమ్ దీక్ష లో భాగంగా పేద వ్యాపారస్తులను కలిసి సత్కరించి ప్రోత్సహించాలన్నారు. స్వేరోలు వ్యాపార రంగంలో రాణించాలన్నారు.ఇంగ్లీష్ భాష,కోడింగ్ భాషలు నేర్చుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ఉద్యోగాలు పొందే అవకాశం కూడా లేదన్నారు.

ఇంట్లో అన్ని పనులను స్వయంగా చేయగలిగే ఆప్టిమస్ రోబోను ఎలాన్ మస్క్ తయారు చేస్తున్నాడని డ్రైవర్ లేకుండానే కారు నడిపే టెక్నాలజీ వచ్చిందని అందుకు అనుగుణంగానే మన జ్ఞానం పెంచుకోవాలన్నారు. అంతేకానీ ఇంకా మొబైల్ వద్దే ఆగిపోవద్దని స్పష్టం చేశారు. షేర్ మార్కెట్ క్రిప్టో కరెన్సీ గురించి కూడా తెలుసుకోవాలన్నారు. భీమ్ విద్యా నిధి కింద సంపాదించే సొమ్ములో కొంత భాగం పేదల కోసం పక్కకు పెట్టాలన్నారు.ముగింపు సభ రోజు ఆ సొమ్ము అందించాలని తెలిపారు.మనకు తెలియకుండానే మనలో ఉండే భయాన్ని ఏప్రిల్ 13న భీమ్ దీక్ష ముగింపు రోజు తతతీసివేయాలన్నారు. వారంలో పదహారు గంటలు ఉపవాసం ఉంటే ఆరోగ్యానికి మంచిదని భీమ్ దీక్షలో ఇది పాటించాలని సూచించారు. రాబోయే రోజుల్లో స్వేరోయిజాన్ని అన్ని ఖండాలకు విస్తరిస్తామన్నారు. కాల్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరభ్యాసంజ్ఞాన ఖడ్గధారణ పిల్లల కాళ్లు కడగడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఒక గంట పాటు పుస్తకపఠనం చేశారు.

వీరయ్య సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వేరోస్ వైస్ చైర్మెన్ మామిడాల ప్రవీణ్ ఊషన్న సీనియర్ స్వేరోలు బల్గూరి దుర్గయ్య బాలప్రసాద్ రమేష్ సదానందం పుల్లయ్య కిషన్ ప్రకాష్ లలిత శోభ తదితరులు పాల్గొన్నారు.



# భారత్ లో పుట్టిన వాళ్లంతా భారతీయులే

-బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ప్రపంచ మానవాళి చిట్టచివరి ప్రవక్త మహమ్మద్( స ) ఉల్లేఖనం ప్రకారం ముస్లింలు ఏ ప్రదేశంలో పుడితే అదే వారి మాతృ భూమి కాబట్టి ఆ మాతృ భూమి ని ప్రేమించడం ముస్లింల కర్తవ్యం కాబట్టి భారతదేశంలో పుట్టిన ముస్లిం మైనార్టీలందరూ భారతీయులేనని ప్రసిద్ధ ప్రవచన కారుడు పీస్ ఫౌండేషన్ అధ్యక్షుడు బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఐఎంఏ హాలులో డాక్టర్స్ అసోసియేషన్ ఫర్ ది రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్( డేర్ ) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు తోపాటు సదస్సును నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన బ్రదర్ సిరాజుల్ రెహమాన్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా ఉందని అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశంగా మన దేశం పేరుగాంచిన విషయం అందరికీ విధితం కాగా మన భారత ఉపఖండం ప్రపంచంలోనే పవిత్రమైన అత్యంత పుణ్యమైన ప్రదేశం భారతదేశం ఎందుకంటే మానవాళి పరంపరకు ఆధ్యుడు ఆదాం ఈ ఉప ఖండంలో లో గల శ్రీలంకలో జన్మించాడని తెలిపారు. హిందువులు ముస్లింలు మాత్రమే కాకుండా క్రిస్టియన్లు సిక్కులు బౌదులు జైనులు కూడా భారతీయులైనని స్పష్టం చేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నమాజులు జాకాతులు రోజా లతో పాటూ ఏకేశ్వర సిద్ధాంతాన్ని చాటి చెప్తున్నా వైనాన్ని వివరిస్తూ ఇహపర సాఫల్యాన్ని మనిషి తన మంచి చెడులతో సము పార్జించు కుంటాడని పేర్కొన్నారు. ఒక భూమి ఒక సూర్యుడు ఉన్నట్లే ఒక దేవుడు మాత్రమే ఉన్నాడని ఆ దేవుడే సృష్టికర్తని అతడినే మనం ప్రార్థించాలని వేడుకోవాలని చెప్పారు.హిందూ సోదరులకు హెూలీ శుభాకాంక్షలు ప్రకటించారు. డాక్టర్ అసోసియేషన్ ఫర్ రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్ ( డేర్ ) రాష్ట్ర కార్యదర్శి నోమాన్ రిజ్వి మాట్లాడుతూ ఇస్లాం వ్యవస్థ మొత్తం ఐదు ప్రధాన పునాదులపై నిర్మించబడిందని అందులో నమాజులు రోజాలు జకాతులు కూడా ఉన్నాయని తెలిపారు.ఈ రంజాన్ మాసంలో పవిత్రంగా ఉంటూ ఉపవాసాలు పాటించాలని కోరారు.తాగుడికి జూదానికి ఇతర అనైతిక పనులకు దూరంగా ఉండాలని లక్ష్యంగా ఉపవాసాలు కేవలం రంజాన్ మాసం వరకే పరిమితం కాకుండా దీని నుండి స్ఫూర్తి పొంది భవిష్య జీవితం కూడా ఇదే విధమైన ఆచరణతో ఉండాలని ఇందులో లక్ష్యాన్ని గ్రహించాలని సూచించారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి నారాయణ కార్యదర్శి




డాక్టర్ జగదీష్ లు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఉపవాసాలు ఇఫ్తార్ పార్టీలు ఐక్యమత్యం ఐక్యమత్యానికి నిదర్శంగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ మెంబర్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు డాక్టర్ జి వెంకటేశ్వర్లు ( జివి )డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ డాక్టర్ రవి కుమార్ డాక్టర్ జంగాల సునీల్ డాక్టర్ కిరణ్ డాక్టర్ కొప్పు ధనమూర్తి డాక్టర్ సురేందర్ డాక్టర్ సురేష్ డాక్టర్ తేజ డాక్టర్ బాబు రత్నాకర్ డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ పుష్పలత డేర్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆరిఫ్ డాక్టర్ ముస్తాక్ సెక్రటరీ డాక్టర్ ఫయాజ్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ గులాం షరీఫ్ ట్రెజరర్ డాక్టర్ మన్సూర్ ఇలాహి డాక్టర్ నియాజ్ ఫరాజ్ కోర్ కమిటీ మెంబర్ రబ్బానీ డేర్ మహిళా విభాగం ఇన్ ఛార్జ్ డాక్టర్ నైమా సుల్తానా డాక్టర్ అమేరా డాక్టర్ రెహనా డాక్టర్ అర్శిదా ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చీర కట్టండి .....గిఫ్ట్ కొట్టండి





**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ జీవి మాల్ యాజమాన్యం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు గత వారంలో ఏర్పాటుచేసిన చీర కట్టండి పోస్ట్ చేయండి యాడ్ చేయండి గిఫ్ట్ కొట్టండి అనే ప్రోగ్రాం ఆన్లైన్ ద్వారా మహిళలకు ఏర్పాటు చేశారు దాన్లో భాగంగా కోదాడకు చెందిన వాసవి వనిత క్లబ్ సభ్యురాలు వంకాయల స్వాతి అంచు పట్టు చీరతో ఆమె ఫోటోలు కొన్ని పోస్ట్ చేయగా ఆన్లైన్ ద్వారా జడ్జెస్ ఈమెను ఏడవ బహుమతిగా సెలెక్ట్ చేసి పదివేల రూపాయలు ప్రకటించారు గెలుపొందిన బహుమతులను జీవి మాల్ నిర్వాహకులు ఈరోజు అందజేసినట్లు వాసవి క్లబ్ సభ్యురాలు వంకాయల స్వాతి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు మహిళగా అంచు పట్టు చీర కట్టి పదివేల రూపాయలు గెలుచుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు జీవి మాల్ నిర్వాహకులు మహిళలకు ఇలాంటి ప్రోగ్రామ్స్ నిర్వహించి నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పబ్బ గీతాదేవి తదితర సభ్యులు పాల్గొన్నారు

# దళితుల పక్షపాతి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు అబద్ధాలు ఉన్నాయంటూ జగదీష్ రెడ్డి మాట్లాడితే దళిత స్పీకర్ ను అవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలో బి ఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ తీసి మాట్లాడుతూ పదెండ్లు క్యాబినెట్ మంత్రిగా ప్రజాసంక్షేమపథకాలరూపకల్పనలో ఎవరికీ ఎలాంటి భంగం కలగకుండా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యవహరించారని గుర్తు చేశారు. స్పీకర్ కుటుంబానికి పెద్ద అని అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలనడాన్ని తప్పుపడుతూకుట్రపూరితంగా బడ్జెట్ సమావేశాల వరకు సస్పెన్షన్ విధించడం తగదన్నారు. జగదీష్ రెడ్డి దళిత వ్యతిరేకి అని దళిత సంఘాలను ఉసిగొలిపి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డి విద్యార్థి ఉద్యమం మొదలు నేటి వరకు దళిత బహుజనుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడని అన్నారు. రైతులకు నీళ్లు లేవని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదనిఅసెంబ్లీలోప్రస్తావించినందుకు ప్రజలు ఎక్కడ బిఆర్ఎస్ కు దగ్గర అవుతారో మాకు ఎక్కడ దూరం అవుతారో అనే భయంతో కాంగ్రెస్ కుట్రపూరితంగా జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ విధించింది అన్నారు. జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని రేవంత్ రెడ్డికి డైవర్షన్ పాలిటిక్స్ వెన్నతో పెట్టిన విద్య అన్నారు. అసెంబ్లీలో జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరును యావత్ తెలంగాణ వీక్షించిందని లైవ్ వీడియోలు కూడా ఉన్నాయని.. జగదీష్ రెడ్డి తప్పు మాట్లాడలేదనే విషయం యావత్ తెలంగాణ ప్రజానీకం అంటున్నారన్నారు. వెంటనే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ను ఎత్తివేయాలని నాకు కోరారు ఈ యొక్క కార్యక్రమం బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సవరాలు సత్యనారాయణ, బూరబాల సైదులు గౌడ్, షేక్ బాషా, ఆకుల లవకుశ, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, వల్దాస్ జానీ, శ్రీనివాస్ గౌడ్, సలీంద్ర చారి, చింట్, అబ్దుల్ రహీం, పాల్గొన్నారు




# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ అసమర్థతను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సమావేశాలను నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని లిబీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు శివసాయి అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాక్షేత్రంలోకి రేవంత్ రెడ్డి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ భరత్ కుమార్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్, కరుణాకర్ , కొత్త గణేష్ , మనీష్ రెడ్డి , సురేష్ , జలేందర్ , కిరణ్ , అఖిలేష్ గౌడ్ , బన్నీ , సాయి, జైపాల్ , ఉదయ్ , వినోద్ , యుగేందర్ , రవి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ఖమ్మం /అక్షిత బ్యూరో :
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవి భవన్ ఫంక్షన్ హాల్ నందు రాయపూడి వెంకట శ్రీనివాస్-విద్యారాణి కుమారుని వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని నూతన వధూవరులు రోహినాథ్-భవాని లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు దోసపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను వడ్డీలో 90 శాతం వడ్డీ రాయితీ ఇవ్వాలి

## సీపీఎం డిమాండ్

**మిర్యాలగూడ, మార్చి 15 అక్షిత ప్రతినిధి :**

మున్సిపల్ ఆస్తిపన్నులో వడ్డీ మాఫీ ఇవ్వాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మార్చి నెలలో ఆస్తిపన్ను వసూలను వేగవంతం చేస్తుందని ఆ సమయంలో వడ్డీ రాయితీ ఇస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు కల్పిస్తుందని చెప్పారు ప్రస్తుతం జిహెచ్ఎంసి లో వడ్డీపై 90 శాతం మాఫీ ఇచ్చారని రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో వడ్డీ మాఫీ ఇవ్వడం లేదని చెప్పారు. ఆస్తి పన్ను వసూలు కోసం మున్సిపల్ అధికారులు బలవంతం చేస్తున్నారని దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి పన్ను వడ్డీలో 90 శాతం రాయితీ ఇచ్చినట్లయితే ఎక్కువ మంది ప్రజలు ఆస్తి పన్ను చెల్లింపుకు ముందుకు వస్తారని తెలిపారు గతంలో వడ్డీ రాయితీ ఇవ్వడం వలననే పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను వసూలు అయిందని గుర్తు చేశారు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున దీనిపై చర్చించి రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, ఆర్.పరశురాములు, తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీ నారాయణ, బాషా పాల్గొన్నారు.

# విశ్వావసు సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**శాలిగౌరారం మార్చి 15 అక్షిత ప్రతినిధి :**

శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామంలోని శ్రీ పార్వతీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో వావిలాల వారి "విశ్వావసునామ" పంచాంగం ను ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా కార్యదర్శి రామడుగు వెంకట్రామ శర్మ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమం లో వావిలాల వేణునాథ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, వెంకటేశ్వర శర్మ, ప్రశాంత్ శర్మ, లక్ష్మి నరసయ్య శర్మ, తల్పసాయి శాస్త్రి, శేషం నరసింహాచార్యులు, శేషం రత్నమాచార్యులు, వావిలాల లక్ష్మీప్రసాద్, వావిలాల నాగఫణి శర్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకు రావాలి

శాలిగౌరారం మార్చి 15 అక్షిత ప్రతినిధి :

ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ లో సంపూర్ణమైన ఎస్సీ వర్గీకరణ చట్టం తక్షణమే తీసుకరావాలని ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ డిమాండ్ చేశారు. శాలిగౌరారం మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరసన నిరాహార దీక్షలు నేటితో నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణ చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని, మాదిగల వల్ల రేవంత్ రెడ్డి రాజకీయంగా లాభపడ్డాడని జడ్పీటీసీ నుండి ముఖ్యమంత్రి వరకు ఎదిగారని,కానీ రేవంత్ రెడ్డి వలన మాదిగలకు ఒరిగింది ఏమి లేదన్నారు. తన సీటును కాపాడుకోవడం కోసం మాలల ఒత్తిడికి తలొగ్గి ఇచ్చిన మాటను తప్పి దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా రేవంత్ రెడ్డి నిలిచిపోయాడని గుర్తు చేశారు.

ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బట్ట శ్రీనివాస్ , బట్ట సైదులు,బాకీ వెంకన్న, మొలుగూరి సోమయ్య, వేముల శ్రీకాంత్,కోక యాదయ్య,బట్ట రఘు, దేవరకొండ మస్తాన్, తోటకూరి సతీష్, బట్ట తిరుమలేష్, మాచర్ల కళ్యాణ్, చింతల సతీష్ మాచర్ల వెంకన్న బట్ట బిక్షం, దేవరకొండ లక్ష్మణ్, దేవరకొండ సైదులు మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్ఆర్ బాధితులను త్వరలో ఉద్యోగాల్లో భర్తీ



**మిర్యాలగూడ, మార్చి 15 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపురతండా, మోదుగులకుంట గ్రామాలలోని ఆర్అండ్ఆర్ బాధితులను ఉద్యోగాలలో త్వరలో భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కహామీ ఇచ్చారని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. బాధితుల సమస్యల గురించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ బాధితులను తీసుకొని హైదరాబాద్ ప్రజాభవన్ లో శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైటిపిఎస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సుల్తానియాను కలిసి సమస్యలు విన్నవించారు. వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఉద్యోగా నియామకాల తేదీని ఖరారు చేసి ప్రతీ ఒక్క బాధితుడికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# ఆస్తిపన్ను బకాయిలపై కొరడా








## 15 షాపులు, రిలయన్స్ పెట్రోల్ బంకు సీలు

**మిర్యాలగూడ, మార్చి 15 అక్షిత న్యూస్ :**

ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై మునిసిపల్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. మొండి బకాయిదారులైన రిలయన్స్ పెట్రోల్ బంకు, దుకాణాలను శనివారం మునిసిపల్ అధికారులు, సిబ్బంది సీలు వేశారు. హనుమాన్ పేటలోని రిలయన్స్ పెట్రోల్ బంకు యాజమాన్యం రూ. 1.10,5000లు బకాయి ఉన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ రెడ్ జోన్ లో 100 దుకాణ, పెట్రోల్ బంకు యజమానులకు రెడ్ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం సీలు వేసిన ఎస్బిఐ కాంప్లెక్స్ లోని 15 షాపులు, బంకుల యజమానులు ఈ నెల 31లోగా రూ.13,23,550లు బకాయిలు ఉండగా కఠిన చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. సోమవారం లోగా 100 షాపుల యజమానులు ఆస్తిపన్ను చెల్లించకుండా ఉంటే సీలు వేస్తామని ఆయన అన్నారు.